ANDHRA JYOTI VIJAYAWADA, Regd No. H. 543

ఆంధ్రజ్యోతి

ఉదయం ★★★ Telephones : 74212, 74343 9

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

పంపుటి 14
పంచిక 124

విజయవాడ, నవంబర్ 6, 1973 మంగళవారం

4 పేజీలు
16 పైసలు

ఎం. బి. బి. ఎస్. లో ప్రవేశించడానికి ఉత్తమ పద్ధతి
ఎం. బి. బి. ఎస్. ఎంట్రెన్సు పరీక్షలకు అయ్యవారి శిక్షణ :
సెయింట్ పాల్సు కాలేజి,
స్టేట్ బ్యాంకు ఎదురుగుండా, కన్నావారితోట, గుంటూరు-4
ఎంతో అనుభవము కలిగిన అధ్యాపకులు
ప్రతి రోజు సాయంత్రము 5-30 నుంచి క్లాసులు. రోజు విడిచి రోజు పరీక్షలు.
ట్యూషన్ ఫీజు రు/- 120-00 మాత్రమే. కొద్ది సీట్లు మాత్రమే కలవు.
ఎంట్రెన్స్ పరీక్షలు డిసెంబరు 2వ వారం. ఇతరదేశ విద్యార్థులకు ఎనతులు.
ఉత్తమ శిక్షణ కొరకు అడ్మిషన్లు పరిమితము.
వివరాలకు : శ్రీమతి ఎం. ఎస్. థామస్. ఫోన్ : 22906

మీ ఆనందానికి చదవండి
1. రసికప్రియ కథలు:- చదివినకొలది చదవాలనిపించే మధురమైన శృంగారపుస్తకం పెల... రూ 5
2. ఉత్కృష్ట హాస్యకథలు:- మిమ్ము మీ మిత్రులను బాగా నవ్వించే వందలాది చిన్నహాస్యకథలు. రూ 5
3. చేతి పనులు:- స్త్రీలకు సంపాదనకు మీకాలవలసినవన్ని తయారుచేసుకోడ విధానాలు రూ 5
4. మంత్రశక్తి:- మీకోర్కెలు నెరవేర్చుకోవటానికి వివిధ మంత్రాల సాధన రహస్యాలు. రూ 5
5. జీవితరహస్యాలు:- మీదాంపత్యజీవితాన్ని ఆనందమయంచేసే అనేకవివరాలు సూత్రాలు. రూ 5
6. యువతి:- పడుచులను గురించి మీరుతెలుసుకోదగ్గ అనేక కుతూహల విషయాలు రూ 5
7. సంతానము:- కామసుఖాలనుభవించుచుకూడ గర్భరాకుండా 60 నవీనమార్గాలు. రూ 5
8. మీస్వప్నఫలితాలు:- మూడువేల స్వప్నఫలితాలు. పన్నెండువేల వివరాలు న్నాయి రూ 5
9. మానసిక శక్తులు:- ఆకర్షణ, సమ్మోహన, కనికట్టు, దివ్యదృష్టి, మెస్మరిజం, నేర్చుకోవటానికి రూ 5
ఒకేపుస్తకానికి పోస్టేజి రూ.1-50 అదనం. పైరెండైనా కేకలంతకుమించికోరితే పోస్టుఖర్చుబట్టబడుతుంది.
దేశసేవప్రచురణలు, ఏలూరు-5 అంధ్రకువస్తే మీకాలవలసినవి వి.పి.పోస్టులో పంపబడును

"షట్పాత్ర పథకానికి రాష్ట్ర కాంగ్రెస్ వాదుల ఆమోదం

డాక్టర్ ఎస్. డి. శర్మ ప్రతిపాదించిన తీర్మానానికి అత్యధిక సంఖ్యాకుల సమ్మతి

నెలాఖరులోగానే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. డి. శర్మ వెల్లడి

త్వరలోనే పి. సి. సి. పునరుద్ధరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 5—

రాష్ట్ర సమస్య పరిష్కారం కోసం షట్పాత్ర పథకానికి కాంగ్రెస్‌వాదుల ఆమోదం పొందడంవరకే తన హైదరాబాద్ పర్యటన పరిమితి చుపుతుందని కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ శంకరదయాళ్ శర్మ నేడిక్కడ ప్రకటించారు.

ఢిల్లీనుంచి ఇక్కడికి వచ్చిన వెంటనే శ్రీ శర్మ పత్రికలవారితో మాట్లాడుతూ పై విషయం తెలిపారు. "దిల్‌కుష్" గెస్టుహౌస్ వద్ద పత్రికలవారితో మాట్లాడుతూ శ్రీ శర్మ, లెజిస్లేచర్ పార్టీ నాయకత్వం సమస్యపై తాను లెజిస్లేటర్ల స్థూలాభిప్రాయం తెలుసుకోబోవడం లేదని అన్నారు.

అయితే, ఈ సమస్యపై తమ అభిప్రాయాలు తనకు తెలపడానికి కాంగ్రెస్‌వాదులకు స్వేచ్ఛ వున్నదని అన్నారు. "ఇంతకు న్యాయకత్వం సమస్య అన్నది అంతరంగిక విషయం. అది ప్రజాస్వామ్య పద్ధతిలో పరిష్కరించబడుతుంది" అని శ్రీ శర్మ అన్నారు. కాని, ఆ ప్రజాస్వామ్య పద్ధతి ఏమిటో ఆయన తెలియపరచలేదు.

శ్రీ శర్మ అధ్యక్షతన నేటి సాయంత్రం ఇక్కడ షట్పాత్ర పథకాన్ని ఆమోదించేందుకు ఉద్దేశించిన కాంగ్రెసు సమావేశం లెజిస్లేటర్లకు, పార్లమెంటు సభ్యులకు, జిల్లా పరిషత్ అధ్యక్షులకు, జిల్లా కమిటీల ప్రెసిడెంట్లకు మాత్రమే పరిమితమైంది.

పైకరగతులలో దేనికిందకురాని ఉన్నతాధికార సంఘం సభ్యులుకూడా ఈ సమావేశంలో పాల్గొనడానికి వీలు లేదు. అయితే, ఉన్నతాధికార సంఘం సభ్యులు వేర్వేరుగా వ్యక్తిగతంగా చర్చలు జరపవచ్చునని శ్రీ శర్మ అన్నారు.

శ్రీ పంత్ ప్రభృతుల రాక

శ్రీ శర్మవెంట కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీమతి మరగటం చంద్రశేఖర్,

(మిగతా 2వ పేజీలో)

లోకం తీరు

"పెట్రోలు ధర పెరిగిపోతోంది కనక, మా వాడికి స్కూటరు ఇవ్వనక్కరలేదు. దాని ఖరీదు ఇచ్చేస్తే చాలునని ఆ సంబంధం వాళ్ళకి ఉత్తరం రాయండి!"

"నాయకత్వం మారాలి"

కాంగ్రెస్ కార్యాచరణ సమితి తీర్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 5— ఆంధ్ర కార్యాచరణ సమితి సర్వసభ్య సమావేశంలో కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకునిగా కొనసాగడానికి శ్రీ పి.వి. నరసింహారావును అనుమతించరాదన్న తమ వైఖరిని పునరుద్ఘాటించారు.

ఈ అంశంపై మే ఆరవ తేదీన చేసిన తీర్మానాన్ని పునరుద్ఘాటిస్తూ, రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా శ్రీ నరసింహారావు పేరును లెజిస్లేచర్ పార్టీ నాయకత్వానికి పరిశీలించడం అభిలషణీయంకాదని నేటి తీర్మానంలో పేర్కొన్నారు.

పార్టీ నాయకత్వం సమస్యను ప్రధానికి వదలివేయాలనికూడా నిర్ణయించారు. ప్రధాని పట్ల సంపూర్ణ విశ్వాసం ప్రకటించారు.

కాంగ్రెస్‌వాదుల సమావేశానికి ఒక గంట ముందు చేసిన తీర్మానాన్ని షట్పాత్ర పథకం ఆమోదం జరిగిన తరువాత విలేకరులకు తెలియజేశారు.

సమితి భవితవ్యం గురించి వాయకులు ఇప్పటికీ ఏమీ చెప్పడంలేదు.

సమితి సమావేశానికి 85 మంది ఎం.ఎల్.ఎ.లు, 25 మంది ఎం.ఎల్.సి.లు, 11 మంది జిల్లాపరిషత్ చైర్మన్లు హాజరయారు.

సమితి సమావేశం ముగియగానే సభ్యులందరు కార్లలో ఊరేగింపుగా గాంధీ భవన్‌కు వెళ్ళారు.

శ్రీ నరసింహారావు నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ సమితి చేసిన తీర్మానం గురించి ప్రశ్నించగా, కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శర్మ, తీర్మానం నకలు తనకు అధికార పూర్వకంగా అందింపలేదని, అది అందేవరకు తాను వ్యాఖ్యానించబోనని అన్నారు.

సమావేశానికి హాజరైన 342 మందిలో నలుగురి ప్రాతికూల్యం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 5—

రాష్ట్రంలో త్వరలో ప్రజా ప్రభుత్వం పునరుద్ధరణకు అవకాశం కల్పిస్తూ, నేటి సాయంత్రం విస్తృత ప్రాతిపదికపై జరిగిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌వాదుల సమావేశంలో షట్పాత్ర పథకాన్ని ఆమోదించారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ ప్రతిపాదించిన తీర్మానాన్ని సమావేశానికి హాజరైన అన్నివర్గాల కాంగ్రెస్ వాదులు ఆమోదించారు.

తీర్మానాన్ని ఓటింగ్‌కు పెట్టినపుడు నలుగురు మాత్రం పథకానికి నిరసన ప్రకటించారు.

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులమధ్య, రాష్ట్ర కేంద్ర నాయకుల మధ్య చర్చలలో రూపొందించబడిన, సెప్టెంబరు 21, అక్టోబరు 22 (షట్పాత్రపథకం, దానిపై వివరణలు) ఢిల్లీ ప్రకటనలో వివరించిన షట్పాత్ర పథకాన్ని సమావేశం ఆమోదించినట్టు తీర్మానంలో వివరించారు.

తీర్మానంలో ఇంకా ఇలా పేర్కొన్నారు: "ఈపథకం రాష్ట్ర ప్రజల సమైక్యతను సదవగాహనను పెంపొందించగలదని, ఆంధ్రప్రదేశ్ ప్రజల అభ్యుదయ సౌధాన్నాలకు మార్గ మేర్పరుస్తుందని మేము విశ్వసిస్తున్నాము."

పథకం సంపూర్ణ మద్దతు పొందినదని పేర్కొంటూ దీని అమలు కోసం హృదయపూర్తిగా కృషి చేయాలని రాష్ట్రంలోని అన్ని కాంగ్రెస్ శాఖలకు, అందరు కాంగ్రెస్ వాదులకు తీర్మానంలో విజ్ఞప్తి చేశారు.

కడచిన కొద్దిరోజులుగా విస్తృతమైన ఏర్పాట్లు చేయబడిన ఈ సమావేశం, 20 నిమిషాలలోనే ముగియడం విశేషం. సమావేశం జరిగిన గాంధీభవన్‌వద్ద ప్రవేశద్వారం సమీపంలోను, చుట్టుప్రక్కల పెద్దఎత్తున పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

సమావేశానికి ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీమతి ఎమ్. చంద్రశేఖర్, శ్రీ కె. సి. పంత్ కూడా హాజరయారు.

సమావేశం ముగిసిన తరువాత ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, శ్రీబసిరెడ్డి, శ్రీ కృష్ణమూర్తి నాయుడు, మిన్నుముట్టిన కరతాళధ్వనుల మధ్య కాంగ్రెసు అధ్యక్షునికి పూలమాలలువేశారు.

రహస్యంగా జరిగిన సమావేశం అనంతరం శ్రీమతి చంద్రశేఖర్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శర్మ తమ ప్రసంగంలో ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజలందరు భారత జాతీయ కాంగ్రెస్ పట్ల విశ్వాసం నెలకొల్పి, పథకాన్ని ఆమోదించినందుకు హర్షం వెలిబుచ్చారని చెప్పడించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజలు సమస్యల పరిష్కారంలో ఇబ్బందులను అధిగమించి ప్రతిసారి కృతకృత్యులవుతున్నారని ఆయన అన్నారు.

కాంగ్రెస్ తమ సంక్షేమం కోసం పని చేస్తున్నదన్న విశ్వాసం ప్రజలకు వున్నదని



ఆయన అన్నారు. సంక్షేమ సాధనకు నిర్విరామ కృషికొనసాగిస్తున్న ప్రజలకు ఆయన జోహారులర్పించారు.

షట్పాత్ర పథకంపై తీర్మానం గురించి ప్రస్తావించి నేడు చేసుకున్న నిర్ణయం, ప్రజాస్వామిక విధానంలో జరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు. ఈపథకం కాంగ్రెస్ పట్ల విశ్వాసం ఏర్పరచుకొన్న సామాన్యుని కోసం ఉద్దేశించినట్టిదని ఆయన చెప్పారు.

స్థూలంగా ప్రజలు, నాయకులు తమలో తాము చర్చించుకొని, తమ మధ్య ఏర్పడిన ఉద్రిక్తతలు, చిక్కులను తొలగించుకొనడానికి ఈ పథకాన్ని రూపొందించారని ఆయన వివరించారు.

వెనుకబడిన వర్గాల, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి, స్థూలంగా ఆంధ్రప్రదేశ్ ప్రజల సంక్షేమానికి ఇక కృషి చేయాలని ఆయన సూచించారు.

వెనుకబడిన వర్గాల, వెనుకబడిన ప్రాంతాల ప్రయోజనాల పరిశీలనను రాష్ట్ర ప్రభుత్వమేకాక, కేంద్ర ప్రభుత్వం కూడా చేపడుతుందని ఆయన చెప్పారు. ఇటీవలి వరదల సంక్షేమం గురించి కేంద్రం ఇప్పటికే హామీలు ఇచ్చి వున్నదని ఆయన అన్నారు.

దీనితో మనం అభివృద్ధి దశలో ప్రవేశించామని కాంగ్రెస్ అధ్యక్షులు పేర్కొన్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పట్ల విశ్వాసం ఏర్పరచి, ఆంధ్రప్రదేశ్ ప్రజలు, కాంగ్రెస్‌ను గెలిపించిన విషయం గుర్తు చేస్తూ ఈఆదర్శాల సాధనకు ఇప్పుడు కృషిచేయవలసి వున్నదని ఆయన అన్నారు.

వివిధ ప్రాంతాలమధ్య ప్రజల మధ్యగల విభేదాలు తొంగిచూసేగలవన్న ఆశాభావాన్ని ఆయన వెల్లడించారు.

శ్రీమతి చంద్రశేఖర్ పత్రికా విలేకరులకు ఈ విషయాలు వివరిస్తున్నపుడు అక్కడేవున్న కాంగ్రెసు అధ్యక్షులు డాక్టర్ శర్మ, తన ప్రసంగం పూర్తి అయిన తరువాత, తీర్మానంపై మరొకరు మాట్లాడ వలసిన అవసరంలేదన్న భావం సమావేశంలో ఏర్పడినట్టు చెప్పారు.

ముగుసు సభ్యులు మాట్లాడడానికి అనుమతి కోరగా, తాను ఈ అంశాన్ని సమావేశం అభిప్రాయం కోసం నివేదించానని, ఎవరు మాట్లాడవలసిన అవసరంలేదని సమావేశం అభిప్రాయపడిందని ఆయన వివరించారు.

"మిగిలిన అంశాలు ప్రజా ప్రభుత్వం చూస్తుంది"

అక్కడ హాజరైన శ్రీ కె. సి. పంత్ కూడా ఇది అందరు గుర్తుంచుకొనవలసిన రోజుకాని మరచిపోయేరోజుకావని చెప్పారు. ఒకసారి లాంఛన ప్రాయమైన కార్యక్రమం ప్రారంభిస్తే ప్రజా ప్రభుత్వం పునరుద్ధరణపై, అనంతర చర్యలకుత్వరగా నిర్ణయం చేయవచ్చునని ఆయన అన్నారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత మిగిలిపోయిన అంశాలను పరిశీలించి, నిర్ణయాలను అమలు జరపాలని ఆయన విశదపరచారు. ఈ అంశాలన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించవలసినవని ఆయన అన్నారు.

కేంద్ర యూనివర్శిటీవంటి అంశాల గురించి కేంద్ర స్థాయిలో కృషి జరుగుతుందని శ్రీ పంత్ అన్నారు.

తాను కాంగ్రెసు అధ్యక్షునిగా సమావేశంలో పాల్గొన్నానని, అందువల్ల భారత జాతీయ కాంగ్రెస్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకం అమలుకు నిబద్ధమైనవని అర్థమని డాక్టర్ శర్మ ప్రకటించారు.

342 మంది హాజరు

మొత్తం 375 మంది ఆహ్వానితులలో 342 పుంది సమావేశానికి హాజరయారు. శాసన సభ్యులు 214 మందికి 207 మంది, శాసనమండలి సభ్యులు 65 మందిలో 60 మంది, పార్లమెంటు సభ్యులు 52 మందిలో 37 మంది, డిసిసి అధ్యక్షులు 23 మందిలో 19 మంది, జిల్లా పరిషత్ అధ్యక్షులు 21 మంది హాజరయారు.

ఆహ్వానితులను, సేవాదళ్ వలంటీర్లను, గూఢచారి పోలీసులను తప్ప ఇంకా ఎవరిని లోపలికి వెళ్ళనివ్వలేదు.

సమావేశం పూర్తి అయిన అనంతరం శ్రీ వెంగళరావు, శ్రీ జి. రాజారాం ఒకరి చేయి మరొకరు పెనవేసుకుని వెళ్ళిపోతుండగా "అది సమైక్యతా?" అని పోర్టికోలో వున్న కొందరు చమత్కరించారు.

"అవును అంతా సమైక్యంగా, ఏకగ్రీవంగానే జరుగుతుంది." అని శ్రీ వెంగళరావు, శ్రీ రాజారామ్ ఇద్దరు ఒకేసారి అన్నారు.

ఇంత పెద్ద సంఖ్యలో నాయకులు పాల్గొన్న సమావేశంలో ఒకే ఒకరు ప్రసంగించడం కూడా గాంధీ భవన్ చరిత్రలో ప్రథమ వ్యాయం కావచ్చు.

అపూర్వ పద్ధతి

బహుళ సభ్యులు ఎవరూ ప్రసంగించకుండా నిరోధించడానికి అపూర్వ పద్ధతిని అవలంబించారు.

(మిగతా 2వ పేజీలో)

తొమ్మిది నిమిషాలలో షట్పాత్ర పథకానికి ఆమోదం

17 నిమిషాలలో ముగిసిన కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 5— నేడు గాంధీభవన్ ప్రకాశం హాలులో జరిగిన కాంగ్రెస్ శాసన సభ్యుల, పార్లమెంట్ సభ్యుల, తదితరుల సమావేశం గాంధీభవన్ చరిత్రలోనే ఎన్నడూ ఎరగనంత సంక్షిప్త సమావేశంగా పేర్కొనవచ్చు.

సుమారు రెండు దశాబ్దాల క్రితం ప్రకాశంహాలు నిర్మించిన నాటినుంచి నేటి వరకు ఏ సమావేశం 17 నిమిషాలలో ముగియలేదు.

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శంకర్ దయాళ్‌శర్మ, శ్రీ కె.సి. పంత్‌సరిగా 4-45 నిమిషాలకు గాంధీభవన్ ఆవరణలో ప్రవేశించారు. సేవాదళ్ వందన స్వీకారం అనంతరం హాలులో ప్రవేశించి, 17 నిమిషాలలో వెలుపలికి వచ్చారు.

శ్రీ శర్మ ప్రసంగం, షట్పాత్ర పథకం [illegible] వ్యాహసున్నారన్న ఆరోపణపై ఐదు నిమిషాలు జాతీయ గీతాలాపనకు, పూలమాలలు వేయడానికి పట్టింది.

శ్రీ కె. రఘురామయ్య హర్షం

హైదరాబాద్, నవంబర్5— కాంగ్రెసు లెజిస్లేటర్లు, పార్లమెంటు సభ్యులు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు, జిల్లా పరిషత్ అధ్యక్షుల సమావేశంలో షట్పాత్ర పథకం ఆమోదింపబడడం పట్ల కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు హర్షం వ్యక్తం చేశారు.

మిస్ సుమిత్రా దేశాయ్ అదృశ్యానికి కారణాలు

ఇందోర్, నవంబర్ 5— మిస్ సుమిత్రాదేశాయ్ ఇప్పుడు ఎక్కడికైనా వెళ్ళవచ్చు.

బెంగుళూరునుంచి అయిదు నెలలక్రితం మిస్ సుమిత్రాదేశాయ్ అదృశ్యమైన ఘటనగా కర్నాటక మంత్రి రాజీనామా ఇచ్చిన విషయం పాఠకులకు విదితమే.

గతరాత్రి ఖాండ్వాపట్ట మిస్ దేశాయ్‌ని ఆమె తల్లి శ్రీమతి విక్కీబెన్, సోదరుడు సుమంతదేశాయ్ గుర్తించారు. వీరిద్దరు బెంగుళూరు నేర పరిశోధక శాఖ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వి.కె. రాజు, మరొక కర్నాటక పోలీసు ఆఫీసరు వున్నారు.

శ్రీ రాజు గత రాత్రి విలేకరులతో మాట్లాడుతూ, కుమారి దేశాయ్ గుర్తించిన తాను ఆమోదించానని, కర్నాటక రాష్ట్రంలో ఆమెపై ఎలాంటి కేసు లేనందున, ఇప్పుడు ఆమె ఇష్టమొచ్చిన చోటికి వెళ్ళవచ్చునని చెప్పారు.

అయితే, ఇప్పుడు తాను ఎక్కడకు వెళ్ళేది మిస్ దేశాయ్ తెలియజేయలేదు.

తమతో బొంబాయి రావలసిందని ఆమె తల్లి, సోదరుడు మిస్ దేశాయ్‌ని బ్రతిమాలుతున్నారని పోలీసు అధికారి చెప్పారు.

తల్లిని, ఇతర బంధువులను కలుసుకున్న తరువాత మిస్ దేశాయ్ విలేకరులతో మాట్లాడుతూ, తన భవిష్యత్తు కార్యక్రమాన్ని ఇంకా నిర్ణయించుకోలేదని తనతల్లితో ఈ విషయం చర్చించి నిర్ణయించుకుంటానని చెప్పారు. ఇతర ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి ఆమె నిరాకరించారు.

సత్య సాయిబాబా ఆశ్రమం వద్ద ఒక వృద్ధురాలు "నీ ప్రాణానికి ప్రమాదం వచ్చి పడింది. వెంటనే నగరం విడిచి వెళ్ళిపో మ్మ" ని హెచ్చరించడంతో మిస్ దేశాయ్ బెంగుళూరు విడిచిపెట్టి వెళ్ళిపోయినట్టు శాసనసభ్యుడు శ్రీ రఘునాథరావు మండ్లోయ్ గత రాత్రి ఖాండ్వా వద్ద విలేకరులతో చెప్పారు.

మిస్ దేశాయ్ ఎక్కడున్నదీ తెలుసుకోవడంలోను, గుర్తించు విషయంలోను శ్రీ మండ్లోయ్ ప్రధానపాత్ర వహించారు. తన సహస్యలను పరిష్కరించడంలో మంత్రి శ్రీ కిట్టూర్ నుంచి సహాయం లభించగలదని మంత్రి బావమరిది చెప్పినదానిపై మిస్ దేశాయ్ మంత్రి కిట్టూర్‌ను కలుసుకోడానికి వెళ్ళారని శ్రీ మండ్లోయ్ తెలియజేశారు.

ఆ సమయంలో మంత్రి ఢిల్లీలో వున్నందున, ఒక రోజు మంత్రి ఇంట్లోనే ఆమె వున్నారని, శ్రీ కిట్టూర్ తిరిగివచ్చినతరువాత కలుసుకున్నారని, అయితే, ఆ చర్చలతో ఆమె సంతృప్తి పడలేదని, పైగా ఆమెపై నిఘా పుంచమని సి. ఐ. డి. లకు మంత్రి చెప్పారని శ్రీ మండ్లోయ్ తెలియజేశారు.

శ్రీ కిట్టూర్ పి. ఎ. ఆమెను "ఉషా నికేతన్"కు (మానసిక వ్యాధుల చికిత్సా సంస్థ) తీసుకు వెళుతుండగా, పి. ఎ. (పర్సనల్ అసిస్టెంట్) ఆమె పట్ల అక్రమంగా ప్రవర్తించి, ఎందుకు శ్రీ కిట్టూర్‌ను కలుసుకోడానికి వెళ్ళారు అని ప్రశ్నించాడు.

"పి. ఎ.ను మిస్ సుమిత్ర ధైర్యంగా ఎదుర్కొని తనను బాధించడం మానకపోతే, పెద్దపెట్టున కేకలువేసి ప్రజల్ని పిలుస్తాను అని అతనితో చెప్పిం ద" ని శ్రీ మండ్లోయ్ తెలియజేశారు.

ఆమెను ఎక్కడకు వెళ్ళనీయవలసిన ఉషా నికేతన్ డైరెక్టర్‌ను కోరడం జరిగిందని, అందుకు ఆయన అంగీకరించలేదని శ్రీ మండ్లోయ్ చెప్పారు.

కలకత్తాలో ప్రయివేట్ బస్సు యజమానుల సమ్మె

కలకత్తా, నవంబర్ 5—కలకత్తా, దాని పరిసరాలలోని జిల్లాలలో ప్రయివేట్ బస్సు యజమానులు నేడు నిరవధికంగా సమ్మె ప్రారంభించారు. వారు బస్సు ఛార్జీలను వెంటనే పెంచడానికి అనుమతించాలని కోరుతున్నారు.

ఈ సమ్మె కారణంగా 1,300 పైగా ప్రయివేట్ స్టాన్డింగ్ బస్సులు నిలిచిపోయాయి. వీటిలో అనుదినం రెండు లక్షల మందిపైగా ప్రజలు ప్రయాణం చేసేవారు.

పెట్రోల్, ఆటో విడిభాగాల ధరలు విపరీతంగా పెరిగిన కారణంగా ఛార్జీలను పెంచడం అవసరమని బస్సు సిండికేట్ ఫెడరేషన్ ప్రతినిధి తెలియజేశారు.

పెట్రోల్ ధరలో పెరుగుదలవల్ల నిరసనగా టాక్సీ యజమానులు మూడురోజులుగా సమ్మె చేస్తున్నారు.

'కిరోసిన్, గ్యాస్ ధరల హెచ్చింపు కూడదు'

ప్రభుత్వానికి గృహిణుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 5— పెట్రోలు, కిరోసిన్, వంటకు ఉపయోగించే గ్యాస్ (కుకింగ్ గ్యాస్) ధరలు పెంచడానికి తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే పునః పరిశీలించాలని గృహిణుల సమాఖ్య కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

గృహిణుల సమాఖ్య నిన్న ఇక్కడ సమావేశమై పెట్రోల్, కిరోసిన్ కుకింగ్ గ్యాస్‌ల ధరలను అకస్మాత్తుగా హెచ్చిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని చర్చించి, ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య వినియోగదారులను మరింత దోచుకొనడానికి రోద్దడగలదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఇప్పటికే ధరల పెరుగుదలవల్ల పెక్కు మధ్య తరగతి కుటుంబాలవారు భరించరాని పెక్కు ఇబ్బందులకు లోనవుతున్నారని, వారు ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం ముంచుకొని వస్తుందని సమాఖ్య సభ్యులలో ఒకరు పేర్కొన్నారు.

గృహిణుల సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి సావిత్రినిగమ్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం గురించి ప్రస్తావించి, ఇది సరియైనది కాదని, ఆ నిర్ణయాన్ని పునః పరిశీలించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వంటకు ఉపయోగించే గ్యాస్ సరఫరా అంతంతమాత్రంగా వున్నదని, దాని ధర పెంచడం న్యాయంకాదని శ్రీమతి నిగమ్ అన్నారు.

బొగ్గు రవాణా సంతృప్తికరంగా కొనసాగడానికి దానికోసం ఎర్రుప వ్యాగన్లు కేటాయించాలని రైల్వేల మంత్రికి అమె సూచించారు.

అరబ్ దేశాల పెట్రోలియం ఉత్పత్తిలో మరింత కోత

కువైట్‌లో మంత్రుల నిర్ణయం

కువైట్, నవంబర్ 5— తమ పెట్రోలియం ఉత్పత్తిని 25 శాతం (నవంబర్ నెలలో కోతతో పోల్చితే) వెంటనే తగించి వేయాలని పెట్రోల్ ఎగుమతిచేసే అరబ్ దేశాలు నిన్న ఇక్కడ నిర్ణయించాయని అధికార ప్రకటనలో తెలిపారు.

అయితే, ఈ కోత ఆరబ్బులలో స్నేహంగా వున్న దేశాలకు వర్తించని మరిన స్పష్టం చేయడం జరిగింది.

ఈ 25 శాతం కోత క్రిందకు అమెరికా, హాలెండ్‌పై ఇప్పటికే విధించిన ఆంక్ష కూడా వస్తుంది.

అరబ్ దేశాలకు మిత్రదేశాలేవో అరబ్ పెట్రోలియంశాఖ మంత్రులు వివరించలేదు.

అరబ్ పెట్రోల్‌ను వాడకంచేసే ప్రధానమైన రాజ్యాలు, అరబ్బులు బహిష్కరించిన దేశాలకు తిరిగి పెట్రోలును ఎగుమతి చేయకుండా నిరోధించేయకుగాను, ఆ దేశాల కనీస అవసరాలకు ఎగుమతులను పరిమితం చేయడం ఎలా అన్న సమస్యపై మంత్రుల సమావేశం చర్చించింది.

"మా మిత్రులు ఎవరు. శత్రువులు ఎవరు అన్న విషయం మేమిప్పుడు నిర్ణయిస్తున్నాం" అని కువైట్ అధికారులు చెప్పారు.

గోల్డామీర్ తిరుగు ప్రయాణం

ఇజ్రాయెల్ ప్రధాని శ్రీమతి గోల్డామీర్ వాషింగ్టన్ పర్యటన ముగిసిన వెంటనే తిరిగి స్వదేశం బయలుదేరి వెళ్ళారు.

కొన్ని సమస్యలపై ఇజ్రాయెల్-అమెరికాల మధ్య అభిప్రాయ భేదాలున్నా అమెరికా ఇప్పుడు ఇజ్రాయెల్ మిత్రదేశమని శ్రీమతి మీర్ అన్నారు.

యుద్ధ ఖైదీల మార్పిడి విషయమై అమెరికన్ నాయకులతో శ్రీమతి మీర్ ప్రధానంగా చర్చించారని తెలిసింది.

ఇజ్రాయెలీ మంత్రి రుమేనియా రాక

బుఖారెస్ట్, నవంబరు 5— ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి అబ్బాఇబాన్ నేడిక్కడికి వచ్చారు. ఆయన రాక లక్ష్యం చాల గోప్యంగా వుంచారు. ఆయన భద్రత కోసం గట్టి ఏర్పాట్లు జరిగాయి. విమానాశ్రయంలో రుమేనియన్ విదేశాంగ మంత్రి మరియెస్కూ స్వాగతం చెప్పారు.

ఇబాన్ రేపు రుమేనియా ప్రధానితో చర్చలు జరుపుతారు.

ఏమేమ ఘట్టంలో పడిన వాటర్‌గేట్ సంక్షోభం

టేపుల గల్లంతు విషయమై తన సలహాదార్లతో నిక్సన్ సమాలోచనలు

వాషింగ్టన్, నవంబర్ 5— తన రాజీనామా కోసం నానాటికి ఒత్తిడి అధికమౌతున్న సమయంలో కొన్ని టేపులు అదృశ్యం కావడంవల్ల మరింత విషమరూపాన్ని దాల్చిన వాటర్‌గేట్ సంక్షోభాన్ని ఎదుర్కొనడానికి తీసికొనదగిన చర్యల గురించి అమెరికా ప్రెసిడెంట్ నిక్సన్ నిన్న రాత్రి తన ఫ్లారిడా వైట్‌హౌస్‌లో న్యాయనిపుణులైన తన ఉన్నత సలహాదారులతో సంప్రతింపులు జరిపారు.

ప్రెసిడెంట్ పదవికి రాజీనామా చేయవలసిందిగా శ్రీ నిక్సన్‌ను "టైమ్" పత్రిక కోరింది. రిపబ్లికన్ సెనెటర్ షేవర్‌బ్రూక్స్ కూడా ఇదే అభిప్రాయాన్ని వెల్లడించారు.

అదృశ్యమైన రెండు ప్రెసిడెన్షియల్ టేపుల గురించి కోర్టు విచారణలో జరుగుతున్న పురోభివృద్ధి గురించి శ్రీ నిక్సన్ తన లాయర్లతో సంప్రతింపులు జరిపారు.

ఆదివారం నాడు ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సెనెటర్ బ్రూక్ ఇలా అన్నారు:

"అమెరికన్ జాతి శ్రేయస్సు కోసం ప్రెసిడెంట్ నిక్సన్ గద్దె దిగాలి, రాజీనామా చేయాలి. ఆయన ప్రస్తుత ప్రమాదం నుంచి తప్పించుకొనడం సాధ్యమే. కాని, ఆయన పట్ల కలిగిన అవిశ్వాసం చాల ప్రగాఢమైనది."

"టైమ్" పత్రిక ప్రెసిడెంట్ నిక్సన్ రాజీనామా చేయాలని కోరుతూ తన యాభై సంవత్సరాల చరిత్రలో నిన్న మొట్టమొదటి సారిగా సంపాదకీయ వ్యాసాన్ని ప్రచురించింది.

రిచర్డ్ నిక్సన్ "విషమ ఘట్టాన్ని" చేరుకున్నారని ఈ పత్రిక అభివర్ణించింది.

ప్రస్తుత పరిస్థితిలో ప్రెసిడెంట్ నిక్సన్ రాజీనామా చేయడం తప్ప మార్గాంతరం లేనట్టు కనిపిస్తున్నదన్న అభిప్రాయాన్ని కూడా ఈ పత్రిక వెలిబుచ్చింది.

శ్రీ నిక్సన్ నైతికబలం పూర్తిగా సన్నగిలిందని, దేశంలో అస్థిరతకు విత్తనాన్ని కూడా ఆయన కొల్పోయాడని, అందుచేత ఆయన పరిపాలనా బాధ్యతలను సమర్థంగా నిర్వహించగల శక్తి సామర్థ్యాలు కూడ

1973 నవంబర్ 6 మంగళవారం	1973 నవంబర్ 7 బుధవారం
శ్రీప్రమాదీచ నామ సంవత్సర కార్తీక శుద్ధ ఏకాదశి: రా॥ 11-43 పూర్వాభాద్రః రా॥1-33 వర్జ్యం: ఉ॥ 7-17 నుంచి 8-57 వరకు	శ్రీప్రమాదీచ నామ సంవత్సర కార్తీక శుద్ధ ద్వాదశి: రా॥ 11-39 ఉత్తరాభాద్రః రా॥2-08 వర్జ్యం: మ॥ 11-27 నుంచి 1-05 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

అన్నీ కొరతలే!

ఆధునిక ప్రపంచానికి పంచప్రాణాలుగా పేర్కొనదగినవి స్టీల్, సిమెంటు, ఎలక్ట్రిసిటీ, పెట్రోలు, పేపరు. వీటిలో ఏ ఒక్కటి కొరతగా వున్నా, ఆధునిక జీవితం దెబ్బ తింటుంది. మన దౌర్భాగ్యవశాన ప్రస్తుతం మనకు ఈ అయిదింటి విషయంలోను తరతమ విభేదాలతో కొరత లున్నాయి.

వర్షాలు పుష్కలంగా కురిసినందున పవర్ విషయంలో కొరత కొంత తగ్గింది. అది తగ్గడంలో స్టీల్, సిమెంటుల ఉత్పత్తి పెరగవచ్చు; వాటి విషయంలో కటకట నెమ్మదిపై కొంతవరకు తగ్గవచ్చు.

పోతే, పేపరు విషయంలో, ముఖ్యంగా న్యూస్‌ప్రింట్ విషయంలో పరిస్థితి నానాటికి అధ్వాన్నమౌతున్నది. ఎంత ధర పెట్టినా పత్రికలకు న్యూస్‌ప్రింట్ లభ్యం కావడంలేదు. పుటలను తగ్గించినా, పత్రికలను ప్రచురించడం కష్టసాధ్యమౌతున్నది. తక్కువ పుటలతో నైనా పత్రికలను వెలువరించడం సాధ్యం కాని రోజు రాగలదేమో అని భయపడవలసి వస్తున్నది.

పోతే, పెట్రోల్ కొరత, దాన్నిబట్టి కెరొసిన్, కుకింగ్ గ్యాస్‌ల కొరత ఒక కొత్త బెడదగా ఇప్పుడు వచ్చిపడింది. ఇదెంత కాలం కొనసాగగలదో, ఎన్ని సాధకబాధకాలకు దారితీయగలదో ఊహించలేకపోతున్నాము.

ఇజ్రాయెల్ విషయంలో తమ స్వంత [illegible] తమ పెట్రోలును ఒక ఆయుధంగా వినియోగిస్తున్నాయి అయితే, ఇందువల్ల ఎస్తువ చిక్కులు ఇజ్రాయెల్‌ను పూర్తిగా సమర్థిస్తున్న యునైటెడ్ స్టేట్స్‌కుకాదు; యూరోపియన్ దేశాలకే, జపాన్, ఇండియాలకే. అరబ్ దేశాల నుంచి యునైటెడ్ స్టేట్స్ పెట్రోలు దిగుమతులు దాని అవసరాలలో నూటికి దాదాపు పదివంతుల మేరకే. పోతే, కొన్ని యూరోపియన్ దేశాల విషయంలో ఈ శాతం ఎనిభై; జపాన్, ఇండియాల విషయంలో కూడా ఈ శాతం కుడి ఎడమగా ఇంతే కావచ్చు.

అయితే, తమ ప్రస్తుతపు విధానాన్నే కొనసాగిస్తే, చివరికి అరబ్ రాజ్యాలే దెబ్బ తినవచ్చు. పెట్రోల్ బదులు ఎలక్ట్రిసిటీని అనేకానేక సందర్భాలలో వాడవచ్చు. ప్రస్తుతం ఈ పని జరగకపోవడానికి కారణం అణువిద్యుచ్ఛక్తికంటె పెట్రోల్ చౌక కావడమే. ఇప్పుడు పెట్రోల్ ధరలు పెచ్చు పెరిగిపోతున్నందున, పెట్రోల్ సరఫరా మరింత తగ్గిపోగల ప్రమాదం సయితం కానవస్తున్నందున, అణువిద్యుచ్ఛక్తిపైనే ఆధారపడదగునన్న నిర్ణయానికి పాశ్చాత్య దేశాలు రావచ్చు. జపాన్ సయితం ఇంతే చేయవచ్చు.

మనకు ఆర్థిక, పారిశ్రామిక స్రోతలు తక్కువ కాబట్టి, అణువిద్యుచ్ఛక్తిని వలసినంతగా ఉత్పత్తి చేసుకొనడం మనకు ఇంతలో సాధ్యపడకపోవచ్చు. అందువల్ల మన సరిహద్దుల లోపల, మన సముద్ర తీరాలలో పెట్రోల్ గనులకై మరింత పట్టుదలతో అన్వేషణ జరగాలి.

ఒక అస్సాంలోతప్ప మన దేశంలో పెట్రోల్ దొరకదని ఒకప్పుడు భావించేవారు. కాని, ఇతర ప్రదేశాలు పెక్కింటిలో అది వున్నట్టు అన్వేషణద్వారా తెలిసింది. మరింత విస్తృతంగా అన్వేషణ కొనసాగితే, కొత్త కొత్త గనులు బయటపడవచ్చు.

ఇప్పటివరకు మన కొరతలన్నీ కొరతలుగానే మిగిలితే, మన పురోగతి మరింత మందగిస్తుంది; మన దేశం మరింత సంక్షోభాలకు లోనౌతుంది.

గుర్రపు బగ్గీలో ప్రధాని ఇందిర

న్యూఢిల్లీ, నవంబర్ 5—ప్రధాని ఇందిరాగాంధి నేడు సౌత్ బ్లాక్‌లోని తన కార్యాలయానికి ఒక గుర్రపు బగ్గీలో వచ్చారు.

విక్టోరియన్ కాలపు వాహనాన్ని చేర ప్రధాని వాడడం స్వాతంత్ర్యం అనంతరం బహుశా ఇదే మొదటిసారి.

శ్రీమతి గాంధి బండి దిగుతూండగా పలువురు ఫొటోగ్రాఫర్లు, వర్తకావిలేకరులు చుట్టుముట్టారు. ఆమె సఫ్దార్‌జంగ్ రోడ్డులోని బసను భోజనానికని వెడుతోంది. అప్పుడామె విలేకరులనుద్దేశించి "ఇది ప్రచారపు స్టంటేమీకాదు" అన్నారు.

కిరోసిన్, పెట్రోలు ధరల పెంపుదల

శ్రీ చంద్ర రాజేశ్వరరావు శ్రీ పిల్లలమర్రి విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 5—కిరోసిన్, పెట్రోలు ధరలు పెంచడం వల్ల, కింది తరగతి, మధ్య తరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావు, రైతు సంఘం కార్యదర్శి శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు నేడొక సంయుక్త ప్రకటన చేశారు.

విదేశీ పెట్రోలు కంపెనీలను జాతీయం చేసి, పెట్రోలు, కిరోసిన్ వినియోగంపై రేషనింగ్ అమలుపరచకుండా కేంద్రం తన ధోరణిని సామాన్యుడిపై మోపిందని వారు విమర్శించారు.

జంట నగరాల వార్తలు

మెదక్ జిల్లాలో విమానం పతనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 5— మెదక్ జిల్లాలోని పెట్లం గ్రామంలో మొన్న సాయంత్రం 4-30 గంటలకు పైహనిక దళానికి చెందిన విమానం ఒకటి కూలిపోయింది.

పైలట్ ఫ్లయిట్‌కాడెట్ ఎం. డి. దేవనాథ్ ప్రమాదంనుంచి తప్పించుకున్నాడు.

సమీప గ్రామానికి అరుమైళ్ళ దూరంలో ఈ ప్రమాదం [illegible] ప్రత్యక్ష [illegible]

హైదరాబాదు, నవంబరు 5— [illegible] లనే కొత్త సాహిత్య సాంస్కృతిక సంస్థ ప్రారంభోత్సవం జన్న రవీంద్ర భారతి మినీ థియేటర్‌లో జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వ న్యాయశాఖ కార్యదర్శి శ్రీ వీరాస్వామి సంస్థ చిహ్నాన్ని ఆవిష్కరించి మాతృ సంస్థకు లాంఛన ప్రాయంగా ప్రారంభోత్సవం చేశారు.

సభకు డాక్టర్ పి. తిరుమలరావు అధ్యక్షత వహించారు.

రజాకార్ అధ్యక్షుడు శ్రీ దాజీ తమ సంస్థ ఆశయాలను వివరించారు. అనంతరం "తిమోనీపులు" అనే నాటికను, కొన్ని నృత్యాలను ఆ సంస్థ సభ్యులు ప్రదర్శించారు.

* * *

సి.బి.టి.యు. పనుల విభాగం మొన్న ఇక్కడ సమావేశమై పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచినందుకు ప్రభుత్వాన్ని తీవ్రంగా గర్హించింది. సభకు శ్రీ పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించగా, లక్ష్మణదాస్ ప్రసంగించారు.

పెట్రోలియం ఉత్పత్తుల ధర పరోక్షంగా అత్యవసర వస్తువులు అన్నిటిధర పెంచడం చేయడం దోపిడీ చేయడమే. దీని కంతటికీ దాదాపు ప్రభుత్వానిదేనని ఈ సమావేశం పేర్కొన్నది. కార్మికులంతా సంఘటితమై ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ఉద్యమం నిర్వహించాలని సి. బి. టి. యు. పిలుపునిచ్చింది.

* * *

సింథటిక్ డ్రగ్స్ ప్లాంటు కార్మిక విభాగం సెక్రటేరియట్ ముందు ధరణా జరపాలని, కార్మికులందరూ బ్యాడ్జీలు ధరించడం ద్వారా "నిరసన దినం" పాటించాలని నిశ్చయించింది.

అమాయకులైన కార్మికులను సస్పెండ్ చేయడం, తప్పుడు చార్జిషీటులు పెట్టడం చేస్తున్నదని కార్మిక సంఘం అధ్యక్షుడు శ్రీ మాధవరెడ్డి యాజమాన్యాన్ని విమర్శించారు.

ప్రజాప్రభుత్వం ఏర్పాటుపై డాక్టర్ ఎస్.డి. శర్మ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

తెలంగాణ హోంశాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ కూడా వచ్చారు.

వీరిని విమానాశ్రయం వద్ద హెచ్చు సంఖ్యలో కాంగ్రెసు నాయకులు, లెజిస్లేటర్లు, పార్లమెంటు సభ్యులు, ఇతరులు స్వాగతం చెప్పారు.

కాంగ్రెసు ప్రెసిడెంట్‌కు స్వాగతం చెప్పడానికి వచ్చినవారిలో సత్ప్రవర్తన పథకాన్ని బహిష్కరించిన ప్రత్యేక తెలంగాణా కాంగ్రెస్ పోరం అధ్యక్షుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి కూడా వున్నారు.

శ్రీ చెన్నారెడ్డి తరువాత శ్రీ పంత్‌ను రాజభవన్ పద్దకలుసుకుని, "రాష్ట్రపతిపాలన స్థాయి సమస్య లన్నింటిపైన" సుదీర్ఘ చర్చలు జరిపారు.

నాయకత్వం సమస్య

నాయకత్వం సమస్య గురించి ఢిల్లీలో పరోక్షతపా చర్చలుజరిగే లవకాశం వుందా అని అడుగగా, ఆ విషయమై యింకా నిర్ణయించలేదని శ్రీ శర్మ చెప్పాడు.

ప్రజా ప్రభుత్వం

మరొక ప్రశ్నకు శ్రీ శర్మ సమాధానమిస్తూ, ఈ నెలలోనే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడగలదని చెప్పాడు.

"ఇది సాధ్యమైనంత త్వరలో ఏర్పడాలని వాంఛిస్తున్నాను" అని ఆయన అన్నాడు.

ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితిని రద్దుచేసుకోవలసిందిగా సమితి నాయకులను కోరనున్నారా అని ప్రశ్నించగా, "సంస్థను వారు రద్దుచేసుకుంటున్నట్టు నాకు చెప్పారు" అని శ్రీ శర్మ అన్నాడు. అందువల్ల సంస్థను రద్దుచేసుకోవలసి తానుకోరే సమస్య లేదని ఆయన అన్నాడు. అయితే, సత్ప్రవర్తన పథకాన్ని ఆమోదించిన తరువాత బహుశా వారు సమితిని రద్దుచేసుకుంటారని ఆశిస్తున్నానని అన్నాడు.

ఈ విషయాన్ని ఢిల్లీలోనే చర్చించారా అని మరొకరు అడుగగా, "నేను మీకు ఒకేసారి ఒక్క ప్రశ్నకే సమాధానం చెప్పగలను"ని అన్నాడు.

రాజీనామాల సమస్య

కార్యాచరణ సమితి సభ్యులు పార్టీనుంచి ఇచ్చిన రాజీనామాల గురించి ప్రశ్నించగా శ్రీ శర్మ, "వారి రాజీనామా సమస్య నాముందు లేదు. వారు ఆ తరువాత సిన్నులలుసుకున్నారు. అంతటితో సరి"అన్నాడు.

అడ్‌హాక్ పి. సి. సి.

ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాత [illegible] పి. సి. ఏర్పాటుకాగలదని [illegible]

రాష్ట్రపతి పాలనం సమస్యపై ప్రశ్నల పరంపర

లెజిస్లేటర్‌పార్టీ నాయకత్వం సమస్య గురించి విలేకరులు ఆసక్తికో పలుప్రశ్నలు వేశారు. వాటికి శ్రీ శర్మ సూటిగా సమాధానాలు చెప్పలేదు. పార్టీ ఆ సమస్యను "ప్రజాస్వామ్య" పద్ధతులో పరిష్కరిస్తుందని మాత్రమే చెప్పారు. "నా ఉద్దేశంలో ఇది చాల స్వల్ప విషయం. పెద్ద సమస్య కాదు" అని శ్రీ శర్మ అన్నారు.

కడచిన ఆరు మాసాలుగాను ఆంధ్ర సమస్యను చాల స్వల్ప సమస్యగానే తాను పరిగణించానని శ్రీ శర్మ చెప్పారు. తన నిర్ణయం సరైనదని రుజువైనదని అన్నారు. లంకేకాదు, సమస్య సాధ్యమైనంత పరిష్కారం కాగలదని, రాష్ట్ర ప్రజల అభీష్టం ప్రకారం పరిష్కారంకాగలదని తాను చెప్పి నట్టు ఆయన గుర్తుచేశారు. ఈ విషయాన్ని తాను "ఒక మంత్రం"గానే చెబుతున్నానని ఆ మంత్రం సరైనదని రుజువైనదని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజలు తమకు అంతగా నిలబడ్డారని, ప్రజల ప్రదర్శనాలకు వ్యతిరేకంగా పుండే పని తాను చేయదలచలేదని అన్నారు. ఎన్నికైన ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్‌వాదులు రాష్ట్ర ప్రజల తరపున నిలబడగలరని ఆయన పేర్కొన్నారు.

శ్రీ శర్మ, పంత్‌లతో పెక్కుమంది చర్చలు

పెక్కుమంది కాంగ్రెస్ లెజిస్లేటర్లు శ్రీ శర్మను, శ్రీ కె.సి. పంత్‌ను వేర్వేరుగా కలుసుకుని చర్చలు జరిపారు. వీరిలో రెడ్డి లెజిస్లేటర్ పార్టీ నాయకుడు శ్రీ పి.వి. నరసింహారావు, ఉన్నతాధికార సంఘం సభ్యుడు శ్రీ పీతల రంగారెడ్డి, పార్లమెంటు సభ్యులు శ్రీ పట్టాభిరామారావు, పి. వెంకటసుబ్బయ్య, ఎం.ఆర్. కృష్ణ, కార్యాచరణ సమితి నాయకులు శ్రీ బసిరెడ్డి, శ్రీ కృష్ణమూర్తినాయుడు, శ్రీ సాగి సూర్యనారాయణరాజు, మరి పెక్కుమంది వున్నారు.

అయిదవ ప్రణాళికలో గృహ నిర్మాణం, పట్టణాల అభివృద్ధి జాతీయ విధానం

—కేంద్ర మంత్రి శ్రీ మెహతా వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 5—"గృహ నిర్మాణం, పట్టణాల అభివృద్ధి జాతీయ విధానం పంచవర్ష ప్రణాళిక పత్రంలో భాగంగా పుంటుందనడంలో తన కెలాంటి సందేహం లేదని నడుకు, గృహ నిర్మాణాశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఓమ్ మెహతా నేడిక్కడ చెప్పారు. అటువంటి విధానం అనుసరుస్తే సరళులు అధ్వాన్నమౌతాయనడంలో కూడా తనకు సందేహం లేదన్నారు.

"గృహనిర్మాణ రంగంలో సాంఘిక, ఆర్థిక సమస్యలపై" అయిదవ పంచవర్ష తరగతులు ప్రారంభోత్సవంచేస్తూ శ్రీమెహతా ఈవిషయం చెప్పారు. ఈ శిక్షణా తరగతులను డాల్చేయ గృహనిర్మాణ సంస్థ, న్యూఢిల్లీలోని సమితి ప్రాంతాలు గృహ నిర్మాణ కేంద్రం ఏర్పాటు చేశాయి.

అటువంటి విధానంవల్ల, పట్టణప్రాంతాలలో పెద్ద ఎత్తున భూమి నిరర్థకం, పట్టణ ప్రజలకు సరళ సౌకర్యాలు కల్పించడానికి వీలుగా సమగ్రాభివృద్ధి చేయడానికి అన్ని తరగతుల ప్రజలకు వసతి కల్పించడానికి వీలుకలుగుతుందని శ్రీ మెహతా వివరించారు. పెద్దనగరాలకంటె మంచి వాతావరణం కలిగిన పట్టణాలు అభివృద్ధి చెందడానికి వీలుకలుగుతుందన్నారు.

గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు ప్రజల వలసను తగ్గించడానికి ప్రభుత్వం ఎంత కృషిచేసినప్పటికీ, అందుకు విరుద్ధంగా అనేక కారణాల మూలంగా పెద్దపట్టణాలకు గ్రామీణ ప్రజలు వలసరావడం కొనసాగుతుందని మంత్రి తెలియజేశారు.

గ్రామీణ ప్రాంత ప్రజలు చిన్న పట్టణాలకు రావని ప్రధాన నగరాలకు వస్తున్నట్టు జనాభా లెక్కలనుబట్టి తెలుస్తున్నదని, అందువల్ల 20 నుంచి 30 వేల జనాభాగల పట్టణాలు పెరగకుండా, పెద్ద నగరాలు శీఘ్రతరంగా పెరగుతున్నాయని ఆయన అన్నారు.

అందువల్ల, గ్రామీణ ప్రజలు పెద్ద నగరాలకు వెళ్ళకుండా, సమీపకరం పట్టణాలలో నుంచి పొరకార్యాలు, (ఉపాధి కల్పన, మార్కెటింగ్ సౌకర్యాలు రెండింటిలోను) కల్పించాలని శ్రీ మెహతా చెప్పారు. ఇందువల్ల పెద్ద నగరాల పరిపాలనా బరువులు పెరగకుండా నివారించవచ్చునని. ఈ లక్ష్య సాధనకు ఆరవయ గృహ నిర్మాణ పట్టణాల అభివృద్ధి విధానం అవసరమని కేంద్ర మంత్రి పార్లి చెప్పారు.

ప్రజలను మోసగిస్తున్న మిఠాయిదుకాణాదారులు

న్యూఢిల్లీ, నవంబర్ 5— దీపావళి సందర్భంగా మిఠాయి దుకాణాలలో నకలు కొన్నవారు, కొనుగోలు చేసిన ప్రతి కిలోగ్రాం నకలుకుడు. 1.20 కోల్పోయినట్లు ఇక్కడ వాణిజ్య శాఖ అంచనా వేసింది.

మిఠాయి నకలును తూచేటప్పుడు విడిగా కాకుండా అట్ట పెట్టెలోపాటు త్రాసులో తూచడంవల్ల కొనుగోలుదారులకు తీవ్రనష్టం వాటిల్లుతున్నది. ఈ పెట్టె బరువు నకలు బరువులో పదింట ఒకవంతు వుంటుంది.

కొనుగోలుదారుడు అట్ట పెట్టె దక్కగా, షాపు యజమానికి ఈ అట్టపెట్టెలో కలిపి నకలుడు తూచడం మూలంగా ఏడాదికి 36,000 రూపాయలు అదనపులాభం వస్తున్నదని అంచనావేశారు.

"బరువులు, తూనికల గురించి పరిశీలించు మంత్రిత్వ శాఖ నియమించిన కమిటీ తన నివేదికలో ఈ విషయం చెప్పిందించింది.

తప్పుడు బరువులవల్ల (వెయిట్స్) స్టాంపు, లైసెన్సులో సైన్స్ పరీక్షోధనకు హాని కలుగుతున్నదని కూడా కమిటీ చెప్పింది.

బరువులలో, తూనికలలో మోసాలు పాల్పడేవారికి కఠినమైన శిక్ష విధించుతూ చట్టం చేయాలని కమిటీ సూచించింది.

ప్రధానితో మంత్రి శ్రీబహుగుణ చర్చలు

యు. పి.లో మంత్రివర్గ నిర్మాణ సమస్యపై

న్యూఢిల్లీ, నవంబర్ 5— ఉత్తర ప్రదేశ్‌లో శ్రీ కమలాపతిత్రిపాఠి వారసుడుగా, కొత్తగా మంత్రివర్గం ఏర్పాటు చేయనున్నట్టు భావించబడుతున్న కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి శ్రీ బహుగుణ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో నేడు చర్చలు జరిపారు.

శ్రీ బహుగుణ నేడు రాత్రి లక్నోకి బయలుదేరి వెళుతున్నారు. మంత్రివర్గంలోకి ఎవరిని తీసుకోవాలన్న సమస్యపై అయన ప్రధానితో చర్చించినట్టు తెలుస్తున్నది.

శ్రీమతి గాంధితో గోపాలరెడ్డి భేటి

న్యూఢిల్లీ, నవంబర్ 5— మాజీ కేంద్ర మంత్రి దాక్టరు వెజవాడ గోపాలరెడ్డి నేడిక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకున్నారు.

షట్పాత్ర పథకానికి ఆమోదం

(1 వ పేజీ తరువాయి)

మద్దుకు నాయకులు శ్రీ నాగం కృష్ణారావు, సి. జగన్నాథరావు, శ్రీ కె. రాచయ్యరావు తాము ప్రసంగించగలమని చెప్పారు. వారికి అనుమతి ఇవ్వాలా వద్దా అని సభను శ్రీ శర్మ అడిగారు.

సభ అనుమతింపరేనే ఛైరుగా వారిని ప్రసంగించడానికి అనుమతి ఇస్తుంటే

తీర్మానానికి ప్రతిపాదుడు చేయుడు శ్రీ శర్మ కోరినపుడు కొందరు "లేదు" "లేదు" అని అంటుండగా "కృతజ్ఞతలు" అని శ్రీ శర్మ అనగా, ఆలపించిగీతం ఆరంభం కావడం దాదాపు ఒకేసారి జరిగాయి. సభ సమాప్తమయింది.

మొత్తం మీద తీర్మానానికి 3113 మంది ఆమోదం ప్రకటించగా నలుగురు మాత్రం వ్యతిరేకం ప్రకటించారు.

విప్లవ కవుల రిట్ దరఖాస్తులకు హైకోర్టు అనుమతి

("ఆంధ్రజ్యోతి" లీగల్ కరస్పాండెంట్)

హైదరాబాదు, నవంబరు 5— అంతరంగిక భద్రతాచట్టం కింద నిర్బంధాన్ని సవాలుచేస్తూ విప్లవ కవులు శ్రీయుతులు ఏం.టి. ఖాన్, చెరబండరాజు అనబడే ధాస్కరరెడ్డి, వరవరరావులు పెట్టుకున్న హెబియస్ కార్పస్‌రిట్ దరఖాస్తులను హైకోర్టు డివిజన్‌బెంచి అనుమతించింది.

న్యాయమూర్తులు శ్రీ ఆవుల సాంబశివరావు, శ్రీ రామచంద్రరాజు ఈ డివిజన్ బెంచిలో వున్నారు.

వరంగల్‌లో ఎరువుల డీలర్ అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

వరంగల్, నవంబర్ 5—అంతరంగిక భద్రతా చట్టంకింద ఎరువుల డీలర్ శ్రీ ఇ. పద్మారెడ్డిని వరంగల్ సెంట్రల్ జైలులో నిర్బంధించినట్టు మొన్న ఇక్కడ లభించారంగా ప్రకటించారు.

"మారినర్-10"కు తాత్కాలికపు చిక్కులు

పానడేనా(కాలిఫోర్నియా), నవంబర్—5 "మారినర్-10"లో అమర్చబడివున్న రెండు చిన్న హీటింగ్ పరికరాలవల్ల ఉత్పన్నమైన సమస్య శుక్ర, బుధ గ్రహాలకు జరుపుతున్న యాత్రలో ఫొటోగ్రాఫులు తీసే రోదసీనౌక కార్యక్రమానికి అంతరాయం కాబోదని శాస్త్రవేత్తలు విశ్వసిస్తున్నారు.

రోదసీనౌక (మారినర్-10) లోని మిగతా అన్ని శాస్త్ర పరికరాలు, యంత్రాలు సమర్థంగానే పనిచేస్తున్నవని. ఈ "మారినర్" ఇప్పుడు భూమికి అరు లక్షల కిలోమీటర్ల దూరంలో వున్నదని అధికారులు చెప్పారు.

గతశనివారంనాడు "మారినర్" లోని కెమెరా-హీటర్లు పనిచేయకపోవడంతో శాస్త్రవేత్తలు ఆందోళన చెందసాగారు.

జనవాక్యం

గ్రంథాలయ సప్తాహం

ప్రభుత్వం ప్రతి సంవత్సరం చేస్తూన్నట్టుగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నవంబరు 14 నుంచి 20వ తేదివరకు నిర్వహిస్తుంటుంది. రాష్ట్రంలోని గ్రంథాలయాలన్నింటిలో ఆ ఉత్సవాలలో పాల్గొనవలసిన అవసరం చాలా అవసరంగా వస్తున్నది. రాష్ట్ర గ్రంథాలయోద్యోగులు ప్రతి సంవత్సరం ఈ వారోత్సవాల నిమిత్తం నిధులు అందిన అందకపోయినా, నెలల తరబడి జీతాల బకాయిలు వున్నా, ప్రభుత్వం ఆ దేశాలమేరకు విధేయతతో ఈ ఉత్సవాల కార్యక్రమాలలో పాల్గొంటూ వస్తున్నారు.

ఈ సంవత్సరం రాష్ట్రంలోని పాత జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగులు నెలల తరబడి జీతాలివ్వకుండా, పంచవర్ష గ్రంథాలయోద్యోగుల జీవితాలను అనేక తెగల్లో విగించి దాన హింసకు గురిచేసింది.

సంవత్సరం సంవత్సరానికి, నెలనెలకు గ్రంథాలయోద్యోగుల పరిస్థితులు ఆర్థికంగా, సామాజికంగా, నైతికంగా, దారుణంగా పతనమౌతున్నాయి. నెల తరబడి జీతాలు లేకుండా వీరు పడని ఇక్కట్లు లేవు. ఇక్కట్లు లేవు.

నవంబరు రెండవ వారంనుంచి జరగబోవు గ్రంథాలయ వారోత్సవాలను విధిగా బహిష్కరించి నిరసన వారోత్సవాలను పాటించవలసిన, ఈ వారంలో నల్ల బ్యాడ్జీలను ధరించి నిర్బంధికి జరిగే అన్యాయాలపట్ల నిరసనను తెలపవలసిన, ప్రజలను సమీకరించి, వారోత్సవాలను ప్రచారం చేసి, నిజమైన గ్రంథాలయ ప్రగతిపట్ల, గ్రంథాలయోద్యోగుల సమస్యలపట్ల సానుభూతి సంపాదించవలసిన, కార్యక్రమాన్ని క్రమశిక్షణతో, పట్టుదలతో జయప్రదం చేయవలసిన విజ్ఞప్తి చేస్తున్నాం.

ఎ. గోపీనాథ్,
కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయోద్యోగుల సంఘం.
బి. రాధాకృష్ణరాజు,
కార్యదర్శి, కడప జిల్లా సంఘం

పి. యు. సి. పరీక్షలు

ఇంటర్‌మీడియట్ విద్యార్థులకు గ్రామీణ నేపథ్యంలో తప్పితే వాటిని మరల వ్రాసినానే అవకాశం వున్నది. ఉస్మానియా పి. యు. సి. విద్యార్థులకు కూడా గ్రామీణ ప్రాంతాలలో తప్పితే వాటిని మరల వ్రాయడానికే అవకాశం వున్నది. కాని, ఆంధ్ర యూనివర్సిటీ పి. యు. సి. విద్యార్థులకు అట్టి అవకాశాన్ని ఇవ్వలేదు.

ఎందరో పి. యు. సి. విద్యార్థులు తమ గ్రామీణ నేపథ్యాన్ని బట్టి వారికి అవకాశం వస్తుంది. వారికి కూడా తమ గ్రామీణ నేపథ్యంలో తప్పిన వాటినే మరల వ్రాసికొనే అవకాశాన్ని దయచేసి పరిశీలించి ఇప్పించవలసిని కోరుతున్నాను. పి. శాయ్యార్,
తిరుపూరు, కృష్ణా జిల్లా

ఇంకా వెలువడని పరీక్షా ఫలితాలు

హెచ్. ఎస్; ఎం. పి. ఎస్. ఎల్. సి. పరీక్షలు జులై 27 వ తేదీతో ముగిశాయి. వీటిలోంచి వెనుకగా జరిగినవారి పరీక్షల ఫలితాలను ప్రకటించారు. వారు కాలేజీలలో చేరారు. దాని ఇంతవరకు వీరి ఫలితాలను ప్రకటించలేదు. దీనికి సంబంధించిన అధికారులు శ్రద్ధ వహించి త్వరలోనే ఫలితాలను ప్రకటించగలరని ఆశిస్తున్నాను.

ఎ. ఎస్. శర్మ, ఎస్. వి. రావు,
తాపేశ్వరం, తూర్పుగోదావరి జిల్లా

వ్యవసాయ విశ్వవిద్యాలయం

హైదరాబాద్‌లో అగ్రికల్చరల్ యూనివర్సిటీ బి.ఎస్.సి. బి. టి. ఎస్. సి.కి అప్లికేషన్లకు 18-8-73న అందచేశాము. ఫలితాన్ని సెప్టెంబరులో సెంటర్ లిస్టుద్వారా తెలియజేస్తామన్నారు. ఆ తేదీని అట్టిబడు మొదటి వారానికి పొడిగించారు. దాని ఇంతవరకు ఆ సెంటర్ లిస్టును పెట్టలేదు.

విద్యా సంవత్సరం వృథాగా పోకుండుటకు వాలాదాగా వున్నది. అగ్రికల్చరల్ యూనివర్సిటీ వారు అవసరాన్ని గుర్తించి విద్యా సంవత్సరాన్ని వృథా కాకుండా చూడాలని తగు చర్య తీసుకోగలరని కోరుతున్నాను.

ధూతం రుమారస్వామి,
వరంగల్లు—3

రాశిఫలం

6-11-1973 మంగళవారం

శ్రీ ప్రమాదీచ సౌర శుక్ల వ్యాపారాలు లాభదాయకం. ఏకాదశి మంగళవారం పూర్వా తులు కార్తెరోజులుగా మీకు ధాన్య నక్షత్రం. ఈ రోజు కలిసి వస్తుంది. ఈరోజు కృషిచేసినవారు శీఘ్ర కోపులు, త్వరపడి లొంగుదురు, లదాన శీలురు.

మేషం: నిదానమే ప్రధానమని నమ్మేవాళ్లలో మీరుంటారు. శత్రువులు మిత్రులుగా అయాయ చేసికొంటారు. వైద్య కార్యాలు నిర్వహిస్తారు. వృత్తిలో ప్రోత్సాహం.

వృషభం: పని పంచికి సంబంధించిన 'బృందభోజనాలలో ప్రవేశించి, సహోదరం చేసి, బాగా తలలు కొందుతారు. పిల్లలు బంధులో సంతోష కార్యాలకు డబ్బు బాగా ఖర్చుపెట్టుతారు.

మిథునం: ఇంట్లో బంధు మిత్రులందరూ కాలం రీతిన చేసుకుంటారు. వ్యాపారాలు బాగా సంతృప్తికరంగా సాగుతాయి. విద్యా వ్యాసంగాలలో మంచి పేరు తెచ్చుకుంటారు.

కర్కాటకం: మిత్ర వర్గపు వాలాలోనుంచి ఉపయుక్తతా. అధికారుల సహకారం లభిస్తుంది. ఆలోచనలతో అప్పులు సాయం చేస్తారు. ఉద్యోగంలో అశాంతి.

సింహం: ఆరోగ్యాలపట్ల మంచా తప్పించుకొంటారు. స్నేహితులలోని వారే పెద్ద శత్రువులు మారి మీకు ఇబ్బందులు కలుగజేస్తారు. రాజకీయాలలో ఈ రోజు నిరుత్సాహంగా వుంటుంది.

కన్య: నిత్య కృత్యాలలో పొరపాట్లు జరగడంవల్ల లభాంతి ఏర్పడుతుంది. దూరపు బంధువులు సాంఘిక కార్యాలకై మీ సహకారం కోసం వస్తారు.

తుల: కొద్దిరోజులుగా మీలో రగిలి తప్పుచూపు ఈరోజు తగ్గాదాయకాలు. వీలయినంత పరుగు తప్పకుండా రక్షణలు వహించుకుంటూ తప్పించుకొనండి. ధనదాయం అధికం.

వృశ్చికం: ఇతరులకు సహాయం చేసేటప్పుడు మొదట ఓ సంగతిని క్షుణ్ణంగా ఆలోచించుకొని. తరువాత యితరుల సంగతి ఆలోచించండి. వృత్తిదగా లాభదాయకం.

ధనుస్సు: నిశిత మయిన ఆలోచనలతో వ్యవహారపు చిక్కులు తొలగదోస్తారు. చెడు మిత్రుల సంగతిగ్రహించి తప్పుకుంటారు. రాజకీయాలలో విజయప్రదంగా వుంటుంది. బంధువులు చక్కగా.

మకరం: సహకరించడానికి రావలసిన హంగులు సమకూరుతాయి. ఈ రోజు మనస్సుకు బాధలేకుండా డబ్బు చేతికి వస్తుంది. మిత్రుల సహాయం పొందుతుంటారు. రొటీను తగ్గాదాయం.

కుంభం: సంతోషమిచ్చే వార్తలు వస్తాయి. దూరంలో వుండే బంధువులను కలుసుకొంటారు. కొత్త వృత్తులను ప్రారంభించే ప్రయత్నాలు చేస్తారు.

మీనం: సంతోషమిచ్చే వార్తలు వస్తాయి. దూరంలో వుండే బంధువులను కలుసుకొంటారు. కొత్త వృత్తులను ప్రారంభించే ప్రయత్నాలు చేస్తారు.

ఇన్‌స్పెక్టర్ విక్రం

"గుండె నిబ్బరం"

ప్రతిజ్ఞ ప్రకారం అతడు ఇన్‌స్పెక్టర్ చంపాడా వద్ద, తీజోరీ ఎప్పుడు మూసి వేసి వుంచుతాడు.
ఇంతలో విప్లవకారులైన వారికి చూచి ఆమె కలవరించింది
ఇన్‌స్పెక్టర్! మీకు నాకు చెప్పిన్న లేదు. మీకేమైనా అప్పు
11-4
తమ్మా! కూర్చో నాకు అలా తేరిపార చూడకు. పిల్లలు పోయిన వారింట్లో కష్టపడి ఏ మొగుడొచ్చినా మన్నాలివ్వాలి.
నోరి, హుషార్

"ఇజ్రాయెల్ సైన్యాన్ని ఉపసంహరించకపోతే..."

యుద్ధం తిరిగి ప్రారంభం కావచ్చునని ఈజిప్టు ప్రభుత్వ ప్రతినిధి హెచ్చరిక

కయిరో, నవంబర్ 4— దక్షిణరాజ్య సమితి తీర్మానం మేరకు అక్టోబరు 22 యుద్ధ విరమణ శ్రేణికి ఉపసంహరించు కొనడానికి ఇజ్రాయెల్ తిరస్కరించిన ఎడంలో ఈజిప్టు పశ్చిమసీనాయ యుద్ధాన్ని తిరిగి ప్రారంభించవచ్చునని ఈజిప్టుప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు హెచ్చరించారు.

ఈజిప్టు, ఇజ్రాయెల్, అమెరికా మధ్య దౌత్యస్థాయిసంప్రతింపులలో ప్రధానాంశమైన ఇజ్రాయెల్ సేనల ఉపసంహరణకు ఈజిప్టు తుది గడువు విధించిందా అని ఇక్కడ విలేకరుల సమావేశంలో ప్రభుత్వ ప్రతినిధి అహ్మద్ అనీస్‌ను ప్రశ్నించారు.

అక్టోబర్ 22 వ తేదీ యుద్ధ విరమణ శ్రేణికి సైన్యం ఉపసంహరణ వెంటనే జరుపుతారని భావించబడుతున్నది. తీర్మానం అమలును తప్పించినట్లయితే తీవ్రమైన పరిస్థితి ఏర్పడుతుంది. ఫలితంగా ఈ ప్రాంతం శాంతికి తీవ్రప్రమాదం ఏర్పడుతుంది." అని ఆయన అన్నారు.

కరీంనగర్‌లో ప్రభుత్వ మహిళా కళాశాలకు గవర్నర్ సలహాదారు శ్రీ సరీన్ ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం

విప్లవ కమ్యూనిస్టులపై ప్రభుత్వ దమనకాండ

ఖండిస్తూ కృష్ణాజిల్లా పౌర హక్కుల మహాసభ తీర్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 4— విప్లవ కమ్యూనిస్టులపై కుట్ర కేసులు ఎత్తివేయాలని, విశాలం కావులను విడుదలచేయాలని కోరుతూ, ప్రభుత్వ దమనకాండను ఖండిస్తూ నే డిక్కడ హంటిపోరి ఆడిటోరియంలో జరిగిన కృష్ణాజిల్లా పౌరహక్కుల మహాసభ తీర్మానించింది. పరోక్ష ఏడు తీర్మానాలను కూడా సభ ఆమోదించింది.

సభకు అధ్యక్షతవహించిన శ్రీ కె. వి. ఎస్. ఎస్. ప్రసాదరావు పదిమందికు, పక్షాలకు స్వాగతం చెప్పారు.

విప్లవ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి సభలో ప్రసంగిస్తూ, ఢిల్లీ వంగా పూడుకొనక, ఆంధ్రాసరపాలని కోరారు. గ్రామ స్థాయివరకు పౌర హక్కుల సంఘాల శాఖోపశాఖలు విస్తరింపజేయాలని, ఇలాంటి వేదికలు ప్రభుత్వ దమనకాండను ప్రజలకు తెలియచెప్పడానికి ఉపయోగపడతాయని ఆయన చెప్పారు.

మహాకవి శ్రీశ్రీ ప్రసంగిస్తూ, తిండి, బట్ట, వసతివంటి కనీససౌకర్యాలు కల్పించే బదులు ప్రజలను ప్రభుత్వం అణచివేస్తున్నదని విమర్శించారు.

శ్రీ జ్వాలాముఖి ప్రసంగిస్తూ, సమకాలీన జీవనానికి కవి దర్పణం వంటివాడని అన్నారు. "26 ఏళ్ళ స్వాతంత్ర్యం తర్వాత కనిపించే కన్నీళ్ళు కొన్ని, కనిపించని కన్నీళ్ళు కొన్ని—దీనిని ప్రతిబింబించడం కవి కర్తవ్యం" అని ఆయన స్పష్టంచేశారు. మతపరమైన ఆవేశాలను సహించే ప్రభుత్వం, వర్గపరమైన ఆవేశాలకు అంతరంగిక భద్రతా చట్టం వర్తింపచేస్తున్నదని ఆయన విమర్శించారు.

ఉపాధ్యాయ నాయకుడు శ్రీ సింగరాజు రామకృష్ణయ్య పౌర హక్కుల సంరక్షణలో ఉపాధ్యాయుల ప్రమేయాన్ని, బాధ్యతను వివరించారు. శ్రీపతి చౌదరి సంపూర్ణమ్మ, శ్రీ తొన్నలగడ్డ రామలింగయ్య ప్రభృతులు కూడా ప్రసంగించారు.

ఆహ్వాన సంఘం కార్యదర్శి శ్రీ ఎం. భగవాన్ కొలుత వివేదిక సమర్పించారు.

మహాసభ అనంతరం సాయంత్రం న్యూ ఇండియా హోటల్ సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో శ్రీ నాగిరెడ్డి, శ్రీశ్రీ, జ్వాలాముఖి ప్రభృతులు ప్రసంగించారు.

కడప జిల్లాలో రెండు హత్యలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, నవంబరు 5— బంధువులు చేసిన ఫిర్యాదుపై చెన్నూరు పోలీసు స్టేషన్ పరిధిలోని బలుగారిపల్లికి చెందిన కాశీమ్ ఎలియాస్ కాసు భాతకకాయాన్ని నిన్న సహారి నుంచి బయటపడేసినట్టు డి హ్యూటీ పోలీసు సూపరింటెండెంటు మహ్మద్ సుజెరుద్దీన్ "ఆంధ్రజ్యోతి" విలేకరికి తెలియజేశారు.

చనిపోయిన కాసీమ్‌ను శ్రీ కొత్తిరెడ్డి ఎలియాస్ సుబ్బారెడ్డి సెప్టెంబరు 28 వ తేదీ బయటం తన ఇంటికి తీసుకువెళ్ళి విపరీతంగా కొట్టిన పరితంగా మరునాడు కాసీమ్ చనిపోయినట్టు పోలీసులకు కాసీమ్ బంధువులు ఫిర్యాదు చేశారు. కాసీమ్ శ్రీ సుబ్బారెడ్డికి బకాయి వున్నాడని, అది అవకాశంగా తీసుకుని కొట్టాడని వారు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్. ఎస్. ప్రసాద్ కేసు రిజిస్టరు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు శ్రీ సుజెరుద్దీన్ చెప్పారు.

మరొక హత్య

కొప్పోలు గ్రామానికి చెందిన పిన్నిరెడ్డిని గొల్లదాతుపల్లి నుంచి తిరిగివస్తుండగా కొందరు దారికాచి నిన్న కత్తులతో పొడిచి చంపినట్టు తనకు అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నదని ఆయన చెప్పారు. రెండు మతాల మధ్య తగాదా ఫలితంగా ఈహత్య జరిగినట్టు, ఇటీవలి నెలలో ఆ మతాల తగాదాలవల్ల జరిగిన హత్యలలో ఇది రెండవదని డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు తెలియజేశారు.

సంగ్రహ వార్తలు

సోవియెట్ నౌకలో పాకిస్తానీల తరలింపు

చిట్టగాంగ్, నవంబర్ 4—వెయ్యి మంది పాకిస్తానీలు రేపు ఇక్కడ నుంచి కరాచీకి సోవియెట్ నౌకలో ఒకయుదేరి వెళతారు. తిరిగి అదే నౌకలో ఈ నెలాఖరుకు వెయ్యి మంది బెంగాలీలను చిటగాంగ్‌కు చేరుస్తారు.

కాంగ్రెసుతో విలీనానికి మిజో యూనియన్ నిర్ణయం

ఐజల్, నవంబర్ 4— ఇక్కడ మిజోరామ్ రాజకీయపార్టీ అయిన మిజో యూనియన్ కాంగ్రెసులో విలీనం కావడానికి నిర్ణయించింది.

నిన్న ఇక్కడ జరిగిన మిజో యూనియన్ పార్టీ సదస్సులో ఈ నిర్ణయం తైకొన్నారు.

910 మంది పాక్ యుద్ధ ఖైదీల బదిలీ

అమృత్‌సర్, నవంబర్ 4— వాఘా చెక్‌పోస్టువద్ద భారత దేశం నేడు 910 మంది పాక్ యుద్ధ ఖైదీలను బదిలీచేసింది. దీనితో ఇంతవరకు భారత దేశం విడుదల చేసిన పాక్ యుద్ధ ఖైదీలు, పౌరులసంఖ్య 17,048 కి చేరుకుంది.

ఆస్ట్రేలియా ప్రధాని స్వదేశ పయనం

టోక్యో, నవంబర్ 4— చైనాను సందర్శించిన మొట్ట మొదట ఆస్ట్రేలియా ప్రధాని జి. విట్లాం నేడు పీకింగ్ నుంచి స్వదేశం బయలుదేరి వెళ్ళారు.

చైనా ప్రధాని చౌ.ఎన్ లై ప్రభృతులు విట్లాంకు వీడ్కోలు ఇచ్చారు.

చీరాల తాలూకాలో వాగులు, వంకలకు వరద

— వరి చేలలో రెండడుగుల నీరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, నవంబరు 5— కడచిన పది రోజులపైగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలవల్ల చీరాల పట్టణంలోపాటు తాలూకాలోని అనేక ప్రాంతాలు పర్షపు నీటిలో నడి మునిగిపోయాయి.

పమరూరు - ఇంకొల్లు మధ్యలో వున్న ఆలేరు పొంగడంవల్ల బస్సు ప్రయాణాలు సరాసరి జరగడం లేదు.

పమరూరు వాగు ఎప్పుడు పరవలలోనే వున్నది. ఈ వాగును దాటి వెళ్ళవలసిన ఉప్పుమూరు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

కొత్తపలివారిపాలెం, స్వర్ణపాలెం, కెసరపల్లి, రప్పలవాగు పొంగుతుండడం వల్ల ఇతర ప్రాంతంలో సంబంధంలేకుండా పోయాయి.

అప్పేరువల్ల చింతగుంపల్లె సీటిలో చుట్టివేయబడింది. ఈ గ్రామం ప్రజలు తహశీల్‌దారు, ఒంగోలు సబ్-కలెక్టరు శ్రీ కె. ఎస్. శర్మ కల్పించిన బోట్లమీద ప్రయాణాలను కొనసాగిస్తున్నారు.

స్వర్ణ—చీరాల మధ్య సరాసరి ప్రయాణానికి రాంపేరు విపరీతంగా పరవలలో ఉండటంవల్ల వీలుకాక పది మైళ్ళ దూరం తిరిగి చీరాల రావలసివస్తున్నది.

తుంగలచర్లు,వీరన్నపాలెం, పోతుకట్ల, రమణాయపాలెం, ఆదిపూడి, ఎర్రవారిపాలెం గ్రామాల ప్రజలు ఎటు వెళ్ళవలసన్నా మోటారోతు బురదలో ప్రయాణించవలసిన పరిస్థితి ఏర్పడినది.

చీరాల తాలూకాలో అలస్యంగా నాట్లు పడడంలో. "మసూరి" మొదలైన మైన ఇప్పుడు పొట్టమీద ఉండి ఈనుతున్నాయి. ఈ దశలో పొలాలలో రెండడుగులకు పైగా నీరు పది రోజులుగా ఉంటున్నది. ఎదిగిన పైరు నీట మునిగిపోయాయి. ఇవి బాగా దెబ్బతిన్నాయి.

తాలూకాలో ప్రతి పంటకు బాగా నష్టం వచ్చే స్థితి వచ్చిన దంటున్నారు. ఎకరాకు వెయ్యి నుంచి రు. 15 వందల వరకు నష్టం వెట్టిన రైతులలో ఉత్సాహం ఉడిగిపోయి అనేక ప్రాంతాలు పర్షపు నీటిలో నడి మునిగిపోయాయి.

పట్టణం స్థితి

అధికవర్షాలవల్ల వర్షపు నీరు ఎటు చేర్చే ఏర్పాట్లను మున్సిపాలిటీ చేయకపోయినందున చీరాల పట్టణంలో ఎటు చూసినా నీటి మయం అయిపోయింది. ఒకటి రెండురోజులు విన ఏ బజార్లలోనూ చెప్పులతో నడిచేస్థితి లేదు.

పట్టణానికి కూడలి స్థలంలోవున్న పోలీస్ స్టేషన్ పదిరోజులుగా అడుగుమేర లోతు నీటితో, చుట్టివేయబడి వున్నది. ప్రక్కనే వున్న హైవేరోడ్ ఎట్టు వెంబడంతో నీరు ఎటూ చేర్చే వీలులేదు.

దర్పాం రోడ్డుకు అనుకుని వున్న ఫిల్లీ తిరునాళ్ళ బజారుకు సిమెంటురోడ్డు వున్నది. ఈ రోడ్డుమీద మోకాటిపైగా నీరు ఎప్పుడు వుంటుంది. వర్షాలు ఆగిపోయిన 15, 20 రోజుల వరకు నీరుపుండి, మురిగి వాసనలు కొడుతుంటుంది.

ఆంధ్రరత్నం విగ్రహం ఎదుటగావున్న సిమెంటు రోడ్డుకుకూడా ఇదే స్థితి.

హైవేరోడ్డుకు ఇరువైపుల పేరాళ్ళ నుంచి కొండ్రపేట సరిహద్దు వరకు ఉన్న వల్లప ఇండ్లలో నీరు ప్రవేశించినది. బస్సు స్టాండులో నీరు శాశ్వతంగా నిలవ ఉంటుంది.

పొగాకు చెర్వు క్రింద 6,400 ఎకరాలకు నీరు

సర్వంపేట, నవంబర్ 5 — పొగాకు చెరువుక్రింద మొత్తం 6,400 ఎకరాలకు మెట్ట పంటలకు సంగం ఛానెల్ ద్వారా "రాబి" పంటకు నీరు విడుదలచేయనున్నట్టు సర్వంపేట తహసీల్దారు శ్రీ వై. వీరభద్రరావు తెలిపారు.

సంగం ఛానల్, హైలెవల్ ఛానల్, సరైన నీటిపట్టం లేనందున కడచిన మూడేండ్లుగా ఈ ఛానల్‌క్రింద నేర్వానికి తగినంత నీరు లభించడంలేదు. ఇటీవల ఈ చెరువుకు 21 అడుగుల నీరు వచ్చింది. ప్రస్తుతం ఖరీఫ్ పంటకాలంలో దిగువ ఛానల్స్‌క్రింద సుమారు 4,000 ఎకరాలకు వరపంటకు నీరు అందించడం జరిగింది.

ఈ చెర్వుక్రింద మొక్కజొన్న, పేరు శెనగ, గోధుమ పండిస్తారు. పొగాకుచెర్వులో నీటి పరిస్థితిని తెలుసుకునేందుకు పరంగల్ జిల్లా కలెక్టరు శ్రీ కె. హనుమంతరావు చెర్వు సందర్శించి వచ్చారు.

విజయవాడ నుంచి సికింద్రాబాద్‌కు కనకదుర్గా ఎక్స్‌ప్రెస్

కృష్ణాజిల్లా రైల్వే యూజర్స్ అసోసియేషన్ అభ్యర్థన

విజయవాడ, నవంబర్ 5— దక్షిణ మధ్యరైల్వే జోనల్ రైల్వే యూజర్స్ సలహా సభ్యుల సమావేశం మొన్న సాయంత్రం హోటల్ మైసూర్ రేజిలో జరిగింది.

ఆ సమావేశానికి దక్షిణ మధ్యరైల్వే విజయవాడ డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ సోమయాజులు హాజరయ్యారు.

రైల్వే ప్రైవేట్ క్యాంటీన్ కంట్రాక్టరు శ్రీ వాసుదేవరావు డివిజనల్ సూపరింటెండెంటుకు మెమొరాండం సమర్పిస్తూ రైల్వే ప్లాట్‌ఫారాలమీద నిర్వహించే కాఫీ, భోజనశాలలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తే ప్రయాణీకులకు మేలురకం తినుబండాలు అందచేయటం వీలుపడదని తెలియచేశారు.

కృష్ణా జిల్లా రైల్వే యూజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సుంకర కనకారావు మాట్లాడుతూ విశాఖపట్నంనుంచి బొంబాయికి ఒక ఎక్స్‌ప్రెస్‌ను నడపాలని అన్నారు.

సికింద్రాబాద్-బొంబాయి ఎక్స్‌ప్రెస్‌కు డీసెల్ ఇంజనును తగిలించడంవల్ల పురి, వాటికి బోగీలను ఏర్పాటు చేస్తున్నందున, ఆ ఎక్స్‌ప్రెస్‌ను అందుబాటులోకి విజయవాడ నుంచి సికింద్రాబాద్‌కు ఒక లింక్ ఎక్స్‌ప్రెస్‌ను నడపాలని కోరారు.

కార్యదర్శి శ్రీ యు. వెంకటేశ్వరరావు రైల్వే స్టేషనుకు ఇబ్బందులను తెలియచేస్తూ వినతి పత్రాన్ని చదివారు.

శ్రీ హెచ్. టి. మురళీధర్ పంచనామా సమర్పణ చేశారు.

అరసవెల్లిలో వేసెక్టమీ శిబిరం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం, నవంబరు 5—ఇక్కడకు రెండుమైళ్ళ దూరంలోని అరసవిల్లిలో మొన్న ప్రత్యేక వేసెక్టమీ శిబిరాన్ని గౌర సమితి అధ్యక్షులు శ్రీ ఎర్రెట్ల అప్పన్న ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ కుటుంబనియంత్రణ శస్త్రచికిత్సలవల్లగల భయాందోళనలుమాని, పురాణ ఉద్బోధ ప్రజలు ముందుకువచ్చి ఆపరేషన్లు చేయించుకొనవలసిన విజ్ఞప్తి చేశారు.

జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్. గాంధి ప్రసంగిస్తూ, పది రోజులపాటు నిర్వహించే ఈ శిబిరంలో పలిశాలనుబట్టి, జిల్లాలో మరి కొన్ని ఇలాంటి శిబిరాలు నిర్వహించవలసిన మని చెప్పారు.

డాక్టర్ చిట్టిబాబు, శ్రీ బి. నారాయణరావు కూడా ప్రసంగించారు.

శిబిరాన్ని అరనెల్ చేసిన శ్రీ ఎస్. కొండలరావు పంచనామా సమర్పణ చేశారు.

"రాజమండ్రికి ఎక్కువ వ్యాగన్లు కేటాయించాలి"

జోనల్ కమిటీ సభ్యులకు వాణిజ్య మండలి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, నవంబర్ 5— కోస్తా జిల్లాలలో పర్యటన సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే ప్రాంతీయ సంప్రతింపుల సంఘం సభ్యులు ఇక్కడకు వచ్చినపుడు స్థానిక వాణిజ్యమండలి తరపున మొన్న సన్మానంచేశారు.

మండలి అధ్యక్షుడు శ్రీ బూర్లగడ్డ వెంకటస్వామి సభకు అధ్యక్షతవహించారు. జోనల్ కమిటీ సభ్యులను స్వాగతం చెప్పారు.

మండలి కార్యదర్శి శ్రీ పుద్రగడ సూర్యారావు మెమొరాండం సమర్పించారు. అన్ని సిజన్‌లలోను రాజమండ్రికి ఎక్కువ వ్యాగన్లను కేటాయించాలని ఆ వినతి పత్రంలో కోరారు. మూసలుకూడా ప్రాధాన్యతగల గూడ్సు జాబితాలో చేర్చాలనికూడా కోరారు.

తిరుపతి ఎక్స్‌ప్రెసు విశాఖపట్టణం వరకు పొడిగించేటట్టు చూడవలసిందని కోరారు.

విశాఖపట్టణం నుంచి బొంబాయికి సరాసరి ఎక్స్‌ప్రెస్‌ను హైదరాబాద్-హౌరా ఎక్స్‌ప్రెస్‌కు కలపాలని కోరారు.

ప్రెస్టిజ్ ప్రెసిడెంట్ శ్రీ గంధం నీలాదానాంజనేయులు హాజరుకుతూ, వాల్తేరు - సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రవేశపెట్టాలని కోరారు.

వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గురించి శ్రీయుతులు గంధం బసవరాజు, డి. శాస్త్రాపు, వి. నాగేశ్వరరావు, లోలుగు లక్ష్మణరావు ప్రభృతులు ప్రసంగించారు.

వ్యాపారస్తులు చెప్పిన విషయాలను జోనల్ కమిటీ సమావేశంలో తెలియజేస్తామని కమిటీ సభ్యుల తరపున శ్రీ బి. కె. నాయక్ మరి ముగ్గురు సభ్యులు హామీ ఇచ్చారు.

శ్రీ ఎల్. జోగారావు వందన సమర్పణ చేశారు.

జోనల్ కమిటీ సభ్యులు శ్రీ సుంకర కనకారావును కొత్తగా అధ్యక్షత చేసినందున సభలో పార్టీలేదు.

కాకినాడలో 8 మంది అరెస్టు

అక్రమ సారా బట్టీలు నిర్వహిస్తున్నారన్న ఆరోపణపై

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, నవంబరు 5— కాకినాడలో అక్రమంగా సారా బట్టీలు పెట్టి సారా ఉత్పత్తి చేస్తున్నారన్న ఆరోపణపై ఎనిమిది మందిని ఆంతరంగిక భద్రతాచట్టం కింద ఇటీవల అరెస్టు చేశారు.

గట్టుల తాతారావు, పి. భరతమ్, దొడ్డి చిన్నారావు, దొడ్డి లచ్చారావు, వి. లచ్చారావు, కొప్పిశెట్టి సీతాపతి, కొండేటి సత్యం, ఎస్. సత్యనారాయణ రెడ్డి అరెస్టు అయిన వారిలో వున్నారు.

పారిశ్రామికంగా ఒంగోలు జిల్లా ప్రగతి

ఒంగోలు, నవంబరు 5— ప్రకాశం జిల్లాలో నిరుద్యోగులయిన విద్యావంతులకు ఉపాధికల్పన పథకం క్రింద 102 మందికి 101 పథకాలు మంజూరయ్యాయి. ఈ పథకాలలో అల్యూమినియం రోలింగ్‌మిల్లు, బస్‌ప్లాంట్, బ్యాటరీ ఎలిమినేటర్, ప్రింటింగ్, బైండింగ్ తదితర యూనిట్లు వున్నాయి. ఈ పథకాల పెట్టుబడి 10.46 లక్షల రూపాయలు. మొత్తం 384 మందికి వీటివల్ల ఉపాధి లభిస్తున్నది.

పరిశ్రమల శాఖ ఇప్పటివరకు జిల్లాలో 823 మంది విద్యావంతులైన నిరుద్యోగ యువకులను సమీకరణ చేసుకుంది. ఆర్థిక సహాయ సంస్థలు 546 దరఖాస్తులకు 50 లక్షలు మంజూరు చేశాయి. వీటివల్ల 5,550 మందికి ఉపాధి లభిస్తుంది.

ఒంగోలులో స్వయం ఉపాధి పథకం కింద పారిశ్రామికవాడ ఒకటి నిర్మాణంలో వుంది. దీనిలో ఇంజనీరింగ్ పట్టభద్రులు, డిప్లొమా హోల్డర్లకు షెడ్లు నిర్మించి ఇస్తారు. ఒంగోలులోనే ఒక ప్రైవేటు పారిశ్రామికవాడ కూడా ఏర్పడుతున్నారు.

ఇంజనీరింగ్ పట్టభద్రులు, డిప్లొమా హోల్డర్లు, పారిశ్రామిక శిక్షణా సంస్థలో ఉత్తీర్ణులయినవారికి ప్రభుత్వ ఆధ్వర్యంలో పారిశ్రామిక సహకార సంస్థను నెలకొల్పే పథకం ఒకటి వుంది. ఒంగోలు ఈ పథకం కింద 13 మంది సభ్యులుగా చేరారు.

దీనికి ప్రభుత్వం 50 వేలు పెట్టుబడి వాటాగా ఇచ్చింది. దీనికి తోడు సభ్యులు 50 వేలు సిద్ధం చేశారు.

చీరాలలో కోటి రూపాయల వ్యయంతో కాటన్‌మేడ్ ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మిస్తున్నారు. జిల్లా మొత్తంమీద 15 లక్షల బస్సులో అయిదు క్రేమినంబోరర పంపుల తయారీ యూనిట్లు ఏర్పడుతున్నాయి.

బి. ఇడి. సీట్ల హెచ్చింపుకు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, నవంబరు 5— ఇక్కడి ప్రభుత్వం టీచర్స్ ట్రయినింగ్ కాలేజీలో వున్న రెండు పంపుల సీట్లను పంద రకు తగ్గించివేశారు.

ఈ సంవత్సరం బి. ఇడి. కిచుపున్న పంప సీట్లను ఘనూరు తొమ్మిది పంపుల అన్లికేషన్లు వచ్చినట్టు తెలియవచ్చినది.

ఈ పంప సీట్లలోకూడా పెద్దు రిజర్వేషన్లు, పెద్దు పరిమితులు వుండడంతో అర్హతలుకల పంపలాది మందికి అవకాశం లేకుండా పోయింది.

ప్రయివేట్ ట్రయినింగ్ కాలేజీలలో సీట్లను హెచ్చించడమో లేక వున్నవాటిని అలాగే వుంచడమో చేస్తూ ప్రభుత్వం కాలేజీలో నగదికిపనం సీట్లను తగ్గించివేయడం ఇక్కడ విస్మయకరంగా వున్నది.

ఇక్కడి ప్రభుత్వం ట్రయినింగ్ కాలేజీలోని సీట్లను లోగడవలెనే రెండు పంపలు వుంచవలెనని లేదా కనీసం పరి 50 సీట్లను అయినా పెంచవలెనని విద్యావంతులు కోరుతున్నారు.

హైదరాబాద్, నవంబర్ 5 — శ్రీ కె. శేషారావు గణితంలో పిహెచ్. డి. పట్టం ప్రదానానికి అర్హులుగా న్యూసీలియా విశ్వవిద్యాలయం ప్రకటించింది.

హనుమకొండ-మహదేవపురం రోడ్డు అధ్వాన్న పరిస్థితి

వరంగల్, నవంబర్ 5— కమలాపురం నుంచి రహదారి దారుణంగా వున్నందున హనుమకొండనుంచి మహదేవపురం రూట్‌లో బస్సులు సక్రమం దుర్భరంగా, అసాధ్యంగావున్నదని ఆర్. టి. సి. బస్సు ప్రయాణీకులు, ఉస్మానియాలదృష్టికితెస్తూ హనుమకొండ ఆర్. టి. సి. ఉద్యోగుల సంఘం డిపో కార్యదర్శి శ్రీ చక్రపాణి ఒక ప్రకటన చేశారు.

ఈ రోడ్డుపైన ఎడ్లబండ్లుకూడా సరిగ్గా సడపలేవని, ఎక్కడికక్కడ పొరంగా గోతులు వున్నవని అన్నారు. కమలాపురం నుంచి ప్రయాణీకులు ప్రయాణం చేయలేక పోతున్నారని ఆయన తెలిపారు.

అందువల్ల హనుమకొండ—మహదేవపురం రూట్‌పై రోడ్డును తక్షణం మరమ్మతు చేయాలని, లేకపోతే బస్సు నిల్చుంది కమలాపురం వద్దనే బస్సులు నిల్చివేయవలసి వస్తుందని ఆయన చెప్పారు.

అలాగే వరంగల్ రైల్వే స్టేషనువద్ద-వరంగల్ పాయింట్ వద్ద కూడా విపరీతమైన గోతులు వున్నాయని, బస్సులను మెలుపుతిప్పడం చాల కష్టంగా వున్నదని, ప్రయాణీకులు పొరమైన కుదుపుకు గురి అవుతున్నారని ఆయన అన్నారు. వరంగల్, జాజిపేట స్టేషన్, ఎకార్‌నగరం వద్ద కూడా పరిస్థితి ఇలాగే వున్నదని తెలిపారు.

అమలాపురంలో కిరాణా దుకాణాల మూసివేత

మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ వైఖరికి నిరసనగా

అమలాపురం, నవంబరు 5 — అమలాపురంలో మొన్న అన్ని కిరాణా దుకాణాలు మూసివేశారు. ఆహార కల్తీ నిరోధకచట్టం లక్ష్యం పరభాగంలో మునిసిపల్, ఆరోగ్య శాఖాధికారులు అవలంబిస్తున్న కర్కశపు నిరసనగా తాము దుకాణాలు మూసివేసినట్టు అసోసియేషన్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

నవంబరు ఒకటవ తేదీన నెలవు దినమైనందున షాపులు మూసివేశారు. రెండు రోజులు వరుసగా దుకాణాలు మూసివేయడంతో ప్రజలు కొంత ఇబ్బంది పడవలసి వచ్చింది.

వరి బాలాలు పీకుడు

కాకినాడ సభ్యుడు శ్రీ వల్లా వెంకటరావు, రుమ్మిడివరం సమితి అధ్యక్షులు శ్రీ బి. చిరంజీవిరావు మొన్న ఒక ప్రకటన చేస్తూ, ఇటీవలి వర్షాల ఫలితంగా, రుమ్మిడివరం తాలూకాలోని 20 వేల ఎకరాలలో వరిపైర్లు నీటిమునిగి పోయాయని తెలిపారు.

ఇందువల్ల పంట ఉత్పత్తి తగిపోయిందని వారు పేర్కొన్నారు. కనుక ఈ ప్రాంతాన్ని లేవ పనులుండుంచి మినహాయించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పెట్రోల్ ధర మరికొంత హెచ్చింపుకు నిర్ణయం

పర్షియన్ సింధుశాఖ దేశాల ప్రతినిధుల సమావేశంలో అంగీకారం

కువాయిట్, నవంబర్ 4— పర్షియన్ సింధుశాఖలో ఆరు పెట్రోల్ దేశాల ప్రతినిధులు, పెట్రోల్ ధరను, నవంబర్ ఒకటవ తేదీ ధరకంటె బ్యారెల్‌కు ఆరు అమెరికన్ సెంట్స్ వంతున పెంచాలని నిర్ణయించారు.

డాలర్ విలువ తగ్గింపువల్ల ఏర్పడిన నష్టాన్ని భర్తీచేయడానికి ఈ హెచ్చింపు ఉద్దేశించినట్టు, గత నెల నిర్ణయించిన 70 శాతం హెచ్చింపుకాక ఇది అదనపు ఇరాన్, ఇరాక్‌సహాయిట్, కాటార్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్, దేశాల ప్రతినిధులు ప్రకటించారు.

రాజమండ్రిలో ఉచిత నేత్రచికిత్స శిబిరం

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యాన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, నవంబరు 5— స్థానికదుర్గ కళ్యాణమండపంలో ఉచిత నేత్రచికిత్సాశిబిరానికి డాక్టర్ వై. వీరభద్రరావు మొన్న ప్రారంభోత్సవంచేస్తూ, రాజమండ్రి లయన్స్‌క్లబ్‌ను అభినందించారు. ఈ శిబిరాన్ని రాజమండ్రి లయన్స్‌క్లబ్బు నాలుగు రోజులవాటు నిర్వహించనున్నది.

ప్రారంభోత్సవ సభకు శ్రీదాలభద్ర సూర్యనారాయణమూర్తి అధ్యక్షత వహిస్తూ ఈ శిబిరంలో పరీక్షార్థం ఇప్పటికి 460 దరఖాస్తులు చేరాయని, ఆపరేషన్ నిమిత్తం 75 మందిని ఎన్నిక చేసినట్టు చెప్పారు. రు 1500 ల విరాళమిచ్చిన శ్రీ దుర్గా వెంకట రమణారావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పంద కళ్ళజోళ్ళు విరాళమిచ్చిన శ్రీ వంజెట్టు నాగరాజును కూడా ఆయన అభినందించారు.

కార్యదర్శి శ్రీ అప్పారావు స్వాగతం పలికారు.

శ్రీ నాలం అప్పలరాజు వందన సమర్పణ చేశారు.

కాళహస్తిలో నిషేధాజ్ఞలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాళహస్తి, నవంబరు 5— ఎదురుపంపకం సందర్భంగా ప్రజలకు, పోలీసులకు ఘర్షణ జరిగిన ఫలితంగా ఇక్కడ మునిసిపల్ ప్రాంతంలో మేజిస్ట్రేటు నిషేధాజ్ఞలు జారీచేశారు. ముందుగా పోలీసు అనుమతిలేకుండా సభలు జరపరాదు.

ఎదురుపంపకం సమయంలో ప్రజలను పరుసలో నిలబెట్టడానికి పోలీసులు ప్రయత్నించినప్పుడు,అక్కడచేరిన సమూహం వెయ్యి మంది ప్రజలకు, పోలీసులకు ఘర్షణ జరిగినట్టు తెలుస్తున్నది. పోలీసులు స్వల్పంగా లాఠీఛార్జీ కూడా చేశారు. తరువాత ఎదురుపంపకం నిలిపివేశారు. క్యూలో నిలబడిన వారికి తలకు ఒక బస్తా చొప్పున పంపకం చేయడానికి కార్యావరణ సమితి సభ్యులు ఏర్పాట్లు చేశారు.

విద్యార్థులకు తిరుమల దేవస్థానం సహాయం

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, నవంబర్ 5 — తిరుమల-తిరుపతి దేవస్థానం విద్యార్థుల సరైన అవసరాల విషయంలో వీలయినంతవరకు తొడ్పడగలదని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ ఎస్. వి. సుబ్రహ్మణ్యం ఇక్కడ వైద్య కళాశాలలో శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీ అంతర్ కళాశాల సహకార క్రీడోత్సవాలను ప్రారంభిస్తూ హామీయిచ్చారు.

వైద్య కళాశాలకు క్రీడాస్థలం లేమిని ఆయన ప్రస్తావించి, సంక్షేమ శాఖనుంచి రాయలసీమ అభివృద్ధి నిధులనుంచి సహాయం పొంది క్రీడాస్థలం అభివృద్ధి చేసుకోవలసిందని సలహా యిచ్చారు.

వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు రామారావు స్వాగతం చెప్పారు. కాలేజి క్రీడాపంచరి ఉపాధ్యక్షులు డాక్టర్ విశ్వయ్య వందన సమర్పణ చేశారు.

తొమ్మిది కళాశాలలు ఈ పోటీలలో పాల్గొన్నాయి.

గ్రామీణప్రాంతాలలో పొదుపు ఉద్యమ ప్రచారం

నెల్లూరు జిల్లా కలెక్టర్ సూచన

నెల్లూరు, నవంబరు 5 — జాతీయ పొదుపు ఉత్సవాల సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ హాలులో ఇటీవల జరిగిన సభలో జిల్లా కలెక్టరు శ్రీ కె. ఓబయ్య ప్రసంగిస్తూ, గ్రామీణ ప్రాంతాలలో కూడా పొదుపు పరిచయ ప్రచారంచేయాలన్నారు.

మహిళలు ఏజన్సీలు తీసుకొని పొదుపు ప్రచారానికి ముందుకు రావాలని కూడా ఆయన సూచించారు. నెల్లూరు జిల్లాలో జాతీయ పొదుపు ఉపకమానికి రు. 27,19,269 లు చెట్టుబడులు సేకరించినట్టు ఆయన తెలిపారు.

సభకు జిల్లా

DGS&D
DIRECTORATE GENERAL OF SUPPLIES & DISPOSALS

1973 నవంబరు నెల వేలం ప్రోగ్రాం

ఢిల్లీ ప్రాంతం :

1. 6-11-1973 తేదీ ఉ॥ గం. 10-30 లకు యం. సి. యస్. ఎల్. ఫ్లోర్ మిల్స్, ఆగ్రా.

ట్వీల్ బాగ్స్ క్లాసు "ఎ" & "సి"-1,39,000 Nos. డి. డబ్లు. బాగ్స్ 8,500 Nos. & లయిబర్ హాల్స్.

2. 7-11-1973 ఉ॥ గం 10-30 సి. ఓ డి ఆగ్రావద్ద

రిపెయిర్ నెట్స్: కిట్స్ కనెక్టర్; రెపాసిటర్; వాల్వులు: & ఇతర మెసిలేనియస్ స్టోర్స్ & హెడర్స్.

3. 15-11-1973 ఉ॥ గం. 11-00 లకు సి ఓ డి-ఛియోకివద్ద

ట్రాక్టర్లు, స్పానర్స్, మోటారు సైకిళ్ళు, కార్ విల్లీస్.. లారీలు, కుట్టుమెషీనులు & బోల్టులు వగైరా.

4. 16-11-1973 ఉ॥ గం 11-00 లకు సి.ఓ డి, కాన్పూరువద్ద

బ్యాగ్స్ మడ, స్టోర్స్&మెడల్స్, పారాచూట్స్ & మెసిలేనియస్ స్టోర్స్.

5. 17-11-1973 ఉ॥ గం 11-00లకు సి ఓ డి. జబల్ పూర్ వద్ద

మోటారు టగ్స్, కార్ ట్రాన్స్‌పోర్టు, క్రేట్స్, ప్రొపెల్లర్ యూనిట్ ఎం. కె-1; ప్రొపెల్లర్ యూనిట్ మరియు ఇతర మెసిలేనియస్ స్టోర్స్.

6. 23-11-1973 ఉ॥ గం 11-00 లకు ఆర్.వి పి. శ్రీనగర్ వద్ద

లారీలు టి. ఎం. బి. & ట్రక్స్ డాడ్జి.

7. 28 & 29-11-1973 ఉ॥ గం. 10-00 లకు సివిడి, ఢిల్లీ కంటోన్మెంట్.

మోటారు సైకిళ్ళు, కార్ విల్లీస్, ట్రక్స్ నిస్సాన్ & డాడ్జి, లారీలు స్టుడిబేకర్, ఫోర్డు, టి యం బి. పోర్డసన్, చివర్లట్, బెడ్‌ఫోర్డ్ & ఎఫ్ డబ్ల్యు డి హెరి; సెమి ట్రెయిలర్స్ & ట్రాక్టర్స్ ఫుటాడర్ & డైపండ్

వివరములకు ప్రభుత్వ వేలందార్లను సంప్రతించండి:—

* మెస్సర్స్ రంగి లాల్స్ ఎ-452, డిఫెన్స్ కాలనీ,న్యూఢిల్లీ—అయిటం— 1, 2& 5 లకు
* మెస్సర్స్ ప్రతాప్‌సింగ్ రర్ & సన్స్, 5, భగవాన్‌దాస్ హౌస్, చాక్ గుడ్వారా రోడ్, కరోల్‌బాగ్, న్యూఢిల్లీ—అయిటం 3 & 4 లకు
* మెస్సర్స్ సోమ్‌నాథ్ ఛాదా & కం. అవుట్‌సైడ్ పుడ్‌హిలాన్‌గేట్, జలంధర్ సిటీ—అయిటం నెం. 6 కు
* మెస్సర్స్ రూప్జీ & సన్స్, 193, అరవిందపురి, డీరట్ కంటోన్మెంట్—అయిటం నెం. 7 కు

మద్రాసు ప్రాంతం:

1. 14-11-1973 ఉ॥ గం 10-00 లకు సివిడి - అవడి

కార్‌నిస్సాన్, మోటారు సైకిళ్ళు, లారీలు స్టుడిబేకర్, స్టుడిబేకర్ & ఫోర్డ్ ట్రాక్టర్ (రెపీ షెడర్ల్) & ట్రక్ విల్లీస్—

2. 15-11-1973 ఉ॥ గం. 10-00 లకు 23, ఐ.డి. ఎ. ఎఫ్, స్టేషన్ అవడి.

మెసిలేనియస్ స్టోర్సు అనగా యం. టి. స్పేర్స్, బోల్టులు & నట్లు, వాషర్ [illegible] అయిటములు

వివరములకు ప్రభుత్వ వేలందార్లను సంప్రతించండి :

* మెస్సర్స్ చంద్రమణి & కం. 117, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు-1 అయిటం నెం. 1 కు
* మెస్సర్స్, మురే&కం, నెం 5, తంజుచెట్టివీధి, మద్రాసు-1 అయిటం నెం. 2కు

బొంబాయి ప్రాంతం:

1. 9-11-1973 ఉ॥ గం 10 30 లకు. సదరన్ కమాండ్ బిల్డింగ్, నెం T-5 సేపనరీ డిపో ఘోర్‌పూరి పూనె.

వివిధ మోడల్స్, సైజులు గల పైపులైట్లు మరియు స్పేర్లు: డూప్లికేటర్స్, మోడింగ్, సంబరింగ్, అక్కాంటింగ్ & ఎంబోసింగ్ మెషిన్లు

2. 24-11-1973 ఉ॥ గం. 11-00 లకు. కస్టమ్స్ గోడౌన్, సూరత్, సూరత్ జిల్లా.

వాచీ స్పేర్ పార్టులు

వివరములకు ప్రభుత్వ వేలందార్లను సంప్రతించండి :

* మెస్సర్స్ శంకర్ రామచంద్ర & బ్రదర్స్: 128, మహాత్మా గాంధీ రోడ్, పూనా. బ్రాంచి : 40 ప్రాస్పెక్ట్ అవెన్యీ, Dt. డి. ఎన్. రోడ్, బొంబాయి - అయిటం నెం - 1 కు
* మెస్సర్స్ ఆర్.ఎస్. క్రావన్ సన్స్&కం, గాంధీ విల్లా, నానికోరోడ్ బ్రాంచీలు: 828-బి, దస్తూర్ మెహర్‌రోడ్, పూనా మరియు 7/10,దాదావాలా బిల్డింగ్, హార్నిమాన్ సర్కిల్ బొంబాయి—అయిటం నెం. 2 కు

కలకత్తా ప్రాంతం :

1. 5-11-1973 ఉ॥గం. 10 30 లకు పి&టి మోటార్ సర్వీసెస్ చిత్తరంజన్ అవెన్యూ, కలకత్తా.

హెడర్స్ & స్పేర్లు

2. 15-11-1973 ఉ॥గం. 10-00 లకు & 16-11-73 ఉ॥గం. 9-00 లకు సివిడి పనాగర్ వద

లారీలు టి. ఎం. బి., స్టుడిబేకర్, నిస్సాన్ & మార్, తోంగా, విల్లిస్‌జీప్, మోటారు సైకిళ్ళు.

3. 29-11 1973 ఉ॥ గం. 10-30 లకు జిలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా. కె. సి రోడ్,కొస్సిపూర్, కలకత్తా.

డ్రిల్లింగ్ యాక్సెసరీస్ & వివిధ పైపుల ఇంజన్లు

వివరములకు ప్రభుత్వ వేలందార్లను సంప్రతించండి :—

* మెస్సర్స్ వర్సే&కం. 161 బరమతలా వీధి, కలకత్తా—అయిటం నెం. 1&3 లకు
* మెస్సర్స్ గోపీచంద్ & సన్స్, 42 గజేర్ చంద్ర అవెన్యూ, కలకత్తా—అయిటం నెం. 2 కు

నిబంధనలు & షరతులు ఏ కారణము చూపకుండానే పై వేలం ప్రోగ్రాం రద్దు/మార్పు చేయబడవచ్చును. అమ్మకము, లొకేషన్స్ వగైరా నిబంధనలు మరియు షరతులు మరియు వేలమునకు సంబంధించి క్యాటలాగ్స్ ఆయా వేలందారుల నుండి నేరుగా పొందవచ్చును. అన్ని అమ్మకములు "AS is where is" ప్రాతిపదికపై జరుగును. వేలమునకు రెండురోజులు ముందుగామాత్రమే స్టోర్సు పరిశీలనకు ప్రదర్శించబడును.

Delhi • Bombay • Calcutta • Madras
DGS&D

davp 73/393

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10, Editor : Narla Venkateswara Rao

బి. ఇ-1, కోఆపరేషన్, రూరల్ స్టడీస్ పి. జి. డిప్లొమా ఫలితాలు

వాల్తేరు, నవంబరు 5— ఆంధ్ర విశ్వవిద్యాలయం గత ఆగస్టు, సెప్టెంబరులలో నిర్వహించిన పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల నెంబర్లు :

బి. ఇ-1 (ఇంటి)

మొత్తం పరీక్ష : 1.

థియరీ

ఇంగ్లీషు : 2, మేథమేటిక్స్-I : 2, మేథమేటిక్స్-II : 2, జి-ఎ,ఫిజిక్స్-I: 2, కెమిస్ట్రీ-I: 2, టాపెట్రికల్‌డ్రాయింగ్: 2 ఇంజనీరింగ్ మెటీరియల్స్, బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ : 7.

ప్రాక్టికల్స్

ఫిజిక్స్ I: 2. కెమిస్ట్రీ I : 2. వర్క్‌షాప్ ప్రాక్టీస్ I : 2.

5 వ నెంబరు అభ్యర్థి ఫలితం తరువాత ప్రకటిస్తారు.

కో ఆపరేషన్, రూరల్ స్టడీస్ పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా

ఫస్ట్‌క్లాస్ : లేరు. సెకండ్‌క్లాస్ : 3139 41 42 43 46 47. థర్డ్‌క్లాస్ : 3138. గ్రూప్ I : లేరు. గ్రూప్ II : 3144 45 గ్రూప్ III : 3145

3148 నంబరు అభ్యర్థి ఫలితం తరువాత ప్రకటిస్తారు.

ఫ్రెంచిలో జూనియర్ డిప్లొమా

ఫస్ట్‌క్లాస్ : 37 38 39 45 49 సెకండ్ క్లాస్ : 36 42 థర్డ్‌క్లాస్ : 35 40 41 47.

గిని బిసావు

స్వతంత్ర దేశంగా సమితి జనరల్ అసెంబ్లీ ప్రకటన

న్యూయార్క్, నవంబర్ 5—గిని బిసావు దేశాన్ని స్వతంత్ర దేశంగా ప్రకటించే తీర్మానాన్ని సమితి జనరల్ అసెంబ్లీ నిన్న ఆమోదించింది. పోర్చుగీస్ వలసప్రాంతకాదని సర్వసత్తాక ప్రతిపత్తి గల దేశమని సమితి జనరల్ అసెంబ్లీ ప్రకటించింది.

ఈ తీర్మానం లమోదం ఆఫ్రికన్ జాతీయవాదులకు దౌత్యరీత్యా పెద్దవిజయం

పోర్చుగీస్ గినిలో 14000 చదరపుమైళ్ళ ప్రాంతం స్వతంత్ర దేశంగా గెరిల్లాలు కడచిన సెప్టెంబర్‌లో ప్రకటించారు. ఈ ప్రాంతంలో అయిదు లక్షలమంది నివసిస్తున్నారు.

65 అలీన దేశాలు, కమ్యూనిస్టుదేశాలు ఈ తీర్మానాన్ని ప్రతిపాదించాయి.

బంగాదేశ్‌కు కువైట్ గుర్తింపు

ఢాకా, నవంబర్ 5— బంగ్లాదేశ్‌ను సర్వసత్తాక, స్వతంత్ర దేశంగా కువైట్ గుర్తించినట్టు బి.బి.సి. నిన్నరాత్రి వెల్లడించింది.

ఆకాశవాణి

బుధవారం, నవంబర్ 7

విజయవాడ

మ॥ 12-05 మందా లక్ష్మీనరసింహం, 2-10 కల్పలత, సా॥ 6-30 ఆధునిక తెలుగు కహానీ బోర్ సమాజ్ సమస్య బోర్ ఉస్తాచిత్రల్ ప్రసంగం-కె.వి. సుబ్బారావు, 7-15 దాశ్వా వరి నారుమళ్ళు-తెసుకోవలసిన మెలకువలు-ప్రసంగం-జి. రామారావు, 7-45 వార్తావాహిని, 8-00 ఎం. కుటుంబరావు ఆంగ్ల ప్రసంగం-ఆహారధ్యాల జాతీయం, 9-15 ఆంధ్ర సంగీత విద్వాంసులు: ప్రసంగం: నారుమంచి సుబ్బారావు.

హైదరాబాద్ - ఎ

ఉ॥ 7-45 ఎ.వి. సావిత్రి, 8-20 సుశీలా డోకన్: వయొలిన్, మ॥ 11-45 పౌరసత్వ లక్షణాలు-సంభాషణ - కె. నాగేశ్వరరావు, 12-05 ఎస్.ఎల్. గానసరస్వతి, 1-10 చిత్ర సీమ, 1-30 చరమగీతం: కథానిక, సా॥ 7-15 చెరకుపంట-వ్యవసాయ పాఠశాల-నిర్వహణ: డి. శ్రీధరశాస్త్రి, 8-30 చిత్ర సీమ, 9-15 పి. లీల, పంటసాల, కమలా చంద్రబాబు, 9-30 ప్రహ్లాద చరిత్ర హరికథ- సిహెచ్. లక్ష్మీనరసింహాచార్యులు.

హైదరాబాద్ - బి

మ॥ 2-50 రామ్ నారాయణ్: సారంగి, సా॥ 6-10 కదంబ కార్యక్రమం (ఉర్దూ): సమర్పణ: అన్‌వరుల్ ఉలూమ్ వుమన్స్ కాలేజి విద్యార్థులు, 6-40 ఆంగ్లంలోగోష్ఠి, 7-20 కల్పవల్లి, 7-50 మీరు చదివారా: 9-00 సంధ్యా ముఖర్జీ.

మద్రాసు-ఎ

ఉ॥ 6-35 కూలమంగళంసిస్టర్స్, 7-25 రాధికా సుందరేశన్, ఎస్. పి. రామ, ఎస్. పి. శారద, టి. ఆర్. మహాలింగం, 7-45 తంజావూరు జి. లక్ష్మణన్: వీణ, 9-04 చిత్రగానం, మ॥ 12-04 కుంభకోణం పి. కృష్ణస్వామి: వయొలిన్, 12-50 ఎస్. పి. వసంతకోకిల, 1-30 మనక్కాల్ ఎస్. నటరాజ అయ్యర్: గాత్రం, సా॥ 8-30 వసంతా రాఘవన్: గాత్రం.

మద్రాసు-బి

ఉ॥ పాల్ఘాట్ మణిఅయ్యర్:మృదంగం, సా॥ 6-30 సమ్మే: నాటిక-రచన-వి. డి. ప్రసాదరావు, 8-15 నాపగిరిపేటై కృష్ణన్: నాదస్వరం, 9-15 స్పాట్‌లైట్, 9-30 పాశ్చాత్య సంగీతం.

గుంటూరు జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

గుంటూరు, నవంబర్ 5—గుంటూరు జిల్లా రెండవ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు రేపల్లెలో డిసెంబరు అదుమంచి తొమ్మిది వరకు జరుగుతాయి.

నవంబరు 24 వరకు ఎంట్రీలు పంపవచ్చు. డాక్టర్ వి. ప్రకాశరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ, వి. ఆర్. ఎం. నర్సింగ్ హోమ్, రేపల్లెకు ఎంట్రీలు పంపాలి.

ఉత్సాహవంతులు పాల్గొనండి!
శ్రీరాపెళ్ళపల్లి నారాయణమెమోరియల్ (రిజిస్టర్డు)
ఆంధ్రప్రదేశ్ వడ్లపందెములు!
1974 ఫిబ్రవరి 21వ తేదీ నుండి గుంటూరుజిల్లా తెనాలి తాలూకా పెదపూడిలో ఇసుకలోబండిలాగుట, చక్రములపట్టు, బండలాగుట, బొక్కపోట్ పందెములు భారీ ఎత్తున 6 పైజులతో జరుపబడును.
వివరములకు: దుదలవాడ వేణుగోపాలరావు (కన్వీనర్) మాచిపూడి గుంటూరు జిల్లా ఫోన్: 27

రవి కళా మందిర్ వారి
మాయదారి మల్లిగాడు
రేడియో సంక్షిప్తచిత్ర కార్యక్రమం
6-11-73, 7-11-73 తేదీలలో మ॥ 3-45 లకు
సిలోన్ రేడియోలో వినండి

శ్రీమద్విజయనారాయణ మ్యూజికల్ ట్రూప్ సమర్పించు
నవంబర్ 10 విడుదల
గులామ్ జిగమ్ జాదుషా
సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ
శ్రీ వెంకట రమణా రిలీజ్
నిర్మాత: శ్రీకుంతల పిక్చర్స్
GOLDEN

పిల్లల చదువులు మనకో సమస్య కారాదు! నేడే
శ్రీ గిరిజా గైడ్
తీసుకోండి!
"శ్రీ గిరిజా గైడ్స్"
3,4,5 తరగతులకు మిక్కిలి ఉపయుక్తములు!

తంతి - తపాల శాఖ
హైదరాబాద్‌లోని నైఫాబాద్‌లో కొత్తగా ఎస్చేంజ్ భవనము నిర్మించుటకు
SH : గేటు మరియు గేటు విల్లర్లుతో కాంపౌండు గోడ ఏర్పాటు. నీలువేసిన అయిటం రేటు టెండర్లు ఎగిక్యూటివ్ ఇంజనీరు, సివిల్ డివిజన్ (పి&టి) హౌస్ నెం. 3-4-847, బరకత్‌పురా, హైద్రాబాదు-500027 (ఆం. ప్ర.) వారిచే 19-11-73 వ తేదీ మ॥ గం॥ 3-00 ల వరకు తీసుకోబడి తిరిగి అదేరోజు మ॥ గం॥ 3-30 లకు తెరవబడును. ఎస్టిమేటు విలువ రు. 25,797. ఎర్నెస్టుమనీ రు. 645. నిబంధనలు మరియు టెండరు ఫారములను రు. 5/-లు (వాపసు ఇవ్వబడనిది) చెల్లించి, అసలులో వున్న ఒరిజినల్ ఇన్‌కంటాక్స్ సర్టిఫికెటు మరియు ఎన్‌లిస్టుమెంటు ప్రూఫ్ దాఖలుచేసి 17-11-73 తేదీ మ॥ గం. 3-00 ల వరకు ఆఫీసు పనిచేయు అన్ని రోజులలో పొందవచ్చును. వివరములకు 7-11-73 తేదీ ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవచ్చును.
davp 710 (740) 73

డా॥ రాయ్
గుప్త రోగముల నివారణ నిపుణులు
ఎందుకు నిరాశ ?
జీవితం ఆనందంగా అనుభవించండి
మీరు జీవితంలో ముఖ్యమైన సుఖం పొందలేక నిరాశపడుతున్నారా ? నిరాశపడనవసరంలేదు. 23 సం॥ల అనుభవము, విశేష కృషితో తయారుచేసిన మందులు వాడండి. జీవితం ఆనందంగా గడపండి. నరముల బలహీనతకు అద్భుతమైన చికిత్సావిధానము అవలంభించబడును.
రాయ్ మెడికల్ హాల్
గాంధీనగరం, అలంకార్ టాకీస్ ఎదుట, విజయవాడ-3.
పోనునెం. 74658 [ఆదివారంకూడ తెరచివుంచబడును]

ఎక్స్‌క్లూసివ్ పేటెంటెడ్
బహార్ స్ప్రే
పరి పంటను పంటను పొందండి. ఈ పోషక పదార్థమును ఎరువులు మరియు కీటకనాశినులతో కలిపి జల్లితే ఉత్తమ ఫలితములను యిస్తుంది.
BAHAR SPRAY
అన్ని రకముల పంటలకు పోషక పదార్థములు లభిస్తున్నాయి.
ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు :
(1) గుంటూరు, నర్సాంధ్ర, ప్రకాశం జిల్లాలకు : దాంబే-అగ్రో కెమికల్స్, గోపాల రెడ్డిరోడ్, విజయవాడ-2, (2) తూర్పు గోదావరి జిల్లాకు: యూనివర్సల్ అగ్రెడ్ ఏజెన్సీస్, విజయవాడ-2, (3) కృష్ణాజిల్లాకు: శ్రీ పరమాత్మ గోడౌన్ ట్రాప్స్, నర్సాపూర్, (4) పశ్చిమ గోదావరిజిల్లాకు: శ్రీ శ్రీనివాస బంపర్ క్రాప్ గ్రోయర్స్, నర్సాపూర్, (5) శ్రీ విజయ ఏజెన్సీస్, వరంగల్.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము
రహదార్లు మరియు భవనముల శాఖ
(జాతీయ రహదారులు)
చీఫ్ ఇంజనీరువారి కార్యాలయము, హైదరాబాద్

చిట్ టెండరు నోటీసు

నెం. 10/73

ఈ క్రింద పదహరించిన పనికి సీలువేసిన టెండర్లు I, II, III తరగతులలో రిజిష్టరయిన కాంట్రాక్టరులవద్ద నుండియు, పేరు పొందిన ఫారములు నుండియు చీఫ్ ఇంజనీరువారి అనుమతి పొందిన కంట్రాక్టరులవద్ద నుండియు, చీఫ్ ఇంజనీరు, పి. డబ్లు. డి. (ఆర్. & బి.) నేషనల్ హైవేస్ వారిచే తి. 14-11-73వ తేదీ మధ్యాహ్నం గం. 3-00 ల వరకు వారి ఆఫీసులో లీసివేయబడును. అదే రోజు మధ్యాహ్నం గం. 3-30లకు టెండర్లు తెరవబడును.

పని పేరు	ధరావత్తు సొమ్ము	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పేరు	పెర్మిట్ ఖరీదునేర్పు చేయు టాక్సులోనహా	పనిపూర్తి చేయు కాలము
1) హైద్రాబాద్ — విజయవాడ రోడ్డు కి.మీ. 183.50నుండి 185.443 వరకు (మై.114/0 నుండి 115/1) చెట్లు చేయుట మరియుబలపరచుట	రు. 4,350/-	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్&బి) యన్. హెచ్. డివిజన్, సూర్యాపేట	రు.పై. 51-50	9 మాసములు

టెండరు ఫారములకొరకు దరఖాస్తులు, చీఫ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి. (ఆర్&బి) నేషనల్ హైవేస్, హైదరాబాద్ వారికి, టెండరు ఫారములు ఖరీదు "పి. డబ్ల్యు. III పి.ఆర్"కాకాను పైన చూపిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారిపేర చెల్లించిన చలానాతోపరియు, కాంట్రాక్టరుగా రిజిష్టరు అయినట్టు దృవపత్రము జతపరచి తి. 7-11-73వ తేదీ మధ్యాహ్నం 5-00 గంటల లోపున చేరునట్లు పంపవలెను. టెండరు ఫారములు తి. 9-11-73 తేదీ ఆఫీసు పనిచేయు సమయములో ఇవ్వబడును. ఫారములు పోస్టు ద్వారా పంపబడవు.

టెండరు ఫారముల ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

ఏ ఒక టెండరుగాని, లేక అన్ని టెండర్లుగాని ఏ కారణము తెలుపకుండా తిరస్కరించు అధికారము చీఫ్ ఇంజనీరువారు కలిగియున్నారు.

టి. అచ్యుతరామయ్య,
చీఫ్ ఇంజనీరు,
పి.డబ్ల్యు.డి. (ఆర్.&బి.) నేషనల్ హైవేస్.

కల్లకాదు నాకల్ల! కలకానేకాదు నీదయ!
శ్రీ గౌతమ్ పిక్చర్స్
వాడెవడు
నిర్మాత: యస్.రామబ్రహ్మం దర్శకత్వం: డి.యోగానంద్

యువతీ యువకుల హృదయాలపై పన్నీటి జల్లు!
శోభన్‌బాబు ద్విపాత్రాభినయ చిత్రం!
సమత చిత్ర వారి
ఇదీ లోకం
తప్పక చూడండి



ఇండియా టొబాకో కంపెనీ లిమిటెడ్ వారి ఒక విశిష్టమైన ఉత్పత్తి
అత్యధిక వెల: 50 పైసలకు 10
(ప్రామాణిక పన్నులనుసారం)